ఆంధ్రపత్రికలో
ప్రతి ఆదివారము
ప్రచురించుచున్న
మహాభారతము
తప్పక చదవండి!

Regd No M 1118

నంపుటం 48 సంచిక 119

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K NAGESWARA RA

శనివారం 29-7-1961 ★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు



కాశ్మీర్ యుద్ధవిరమణ శ్రేణి విచ్ఛిత్తికి పాకిస్తాన్ కొత్త ఎత్తు

పౌరదుస్తులలో ప్రత్యక్షంగా సైనిక బలాల ప్రయోగం

మరఫిరంగులతో ప్రజల కాల్పులు జరుపుతున్నట్లు సమితి సభ్యుల ఎదుట బుకాయింపు

శ్రీనగర్ జూలై 28

యుద్ధవిరమణ శ్రేణిపై కల్లోలం సృష్టించటానికి పాకిస్తాన్ కొత్త ఎత్తులు ప్రారంభించిందని నేడిక్కడ విశ్వసనీయ వర్గాలద్వారా తెలియవచ్చింది

సైనికదుస్తులను కాకుండా మామూలు దుస్తులతో కేవలమన్న పాకిస్తాన్ సైనికులు ఆటోమాటిక్ ఆయుధాలతో కాల్పులకు పూనుకున్నారు మెయేంపర్ ప్రాంతంలో జరిగిన ఈ కాల్పులను గురించి విశ్వరాజ్యసమితి అధికారులు సభ్యులకు పూనుకున్నప్పుడు ఈ కాల్పులు జరిపింది పౌరులు కాని తమ దళాలు కాదని పాకిస్తాన్ బుకాయిస్తోంది. అయితే పౌర వస్త్రములు గల ఆటోమాటిక్ ఆయుధాలు ఉండవనీ ఆ ఆయుధాలను గాలి ప్రయోగించవలేనీ భారత్ వాదించింది యుద్ధవిరమణ శ్రేణి పొడవునా ఈ త్రోత్తిత్తులను పాకిస్తాన్ అనుమతి జరుగుతూ ఉన్నదని విశ్వసీయంగా తెలుస్తున్నది. యుద్ధవిరమణ శ్రేణి సమీపగల అనేక ప్రాంతాలలో పాకిస్తానీ దళాలు సాధారణ పౌరుల దుస్తులలో తిరుగుతున్నట్లు తెలుస్తున్నది

కెనెడీ ఆతృత

కొచ్చి జూలై 27 కాశ్మీర్ సమస్యా పరిష్కారం పాకిస్తాన్ శాంతి భద్రతలకు అంతర్యంతవ్యక్తం కావటం వల్ల వివాదాన్ని సంతృప్తికరంగా పరిష్కృతం కావాలనే విషయంలో అమెరికా అధ్యక్షుడు శ్రీ కెనెడీ ఆతృత చెందుతున్నారనీ ఈ విషయంలో సందేహంలేదనీ పాకిస్తాన్ విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ ఎస్ కె జెలానీ నేడు అన్నారు. ప్రధాని నెహ్రూతో సమావేశంలో అమెరికా వెళ్ళినప్పుడు శ్రీ కెనెడీ కాశ్మీర్ సమస్యను ఆయనతో ప్రస్తావించగలరని వాషింగ్టన్ నుండి వెలువడిన వార్తపై వ్యాఖ్యానిస్తూ ఆయన అలా అన్నారు

కాశ్మీర్ విషయంలో భారత్ సైనిక యుద్ధం (జిహాద్) ప్రకటించాలన్న విశ్వాసాన్ని పాకిస్తానులో పునరుద్ధరిస్తున్నారు

కులూం అబ్బాస్ వర్గానికి వ్యతిరేకమైన కాశ్మీరు ముస్లిం మహాసభ అధ్యక్షుడు సర్దార్ మహమ్మద్ ఇబ్రహీం కూడ ఇట్టివల ఈ ఉద్యమంలో చేరారు. శ్రీ ఇబ్రహీం చాల కాలం ఆజాద్ కాశ్మీర్ అధ్యక్షుడుగా ఉన్నారు

రావల్పిండిలోని ఒక పత్రికా సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ ఇబ్రహీం కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి తమ దృష్టిలో మరి యుద్ధం మాత్రమే ఏకైక మార్గమని అన్నారు

ఈశ్వరుని పేరుతో భారతదేశానికి వ్యతిరేకంగా ఆయుధాలు ధరించటం వల్ల మాత్రమే కాశ్మీర్‌ను విముక్తి చేయవచ్చు అదే పరిపూర్ణమైన విధానమని మా విశ్వాసం అని ఆయన అన్నారు

సమితి కాశ్మీర్ సమస్యను పరిష్కరించలేక పోయినందు వల్ల కొత్తవిధానాన్ని రూపొందించటానికి ఆక్రమిత కాశ్మీర్‌లోని వివిధ వర్గాలకు చెందిన నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు

కాశ్మీర్ సమస్యపై అంతర్జాతీయ సాయిలు కొన్ని ప్రధాన పరిణామాలు సంభవించనున్నట్లు ప్రభుత్వ యాజమాన్యానగల ఆపాసియేటెడ్ ప్రెస్ ఆఫ్ పాకిస్తాన్ వార్తాసంస్థ ప్రకటించింది.

పాకిస్తాన్ మాజీ విదేశాంగమంత్రి శ్రీ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్‌ను విశ్వరాజ్య సమితిలో శాశ్వత ప్రతినిధిగా నియమించటాన్ని కూడ ఈ త్రోత్తి పరిణామాల పట్టిచెబుతోంది. అకస్మాత్తుగా పార్శ్వస్థానాలలో పాకిస్తాన్ దురాక్రమణలను తిరిగి కాశ్మీర్‌లోకి తీసుకొనిరావటం విషయంలో సరిహద్దు ప్రజలు చాల పట్టుదలగా ఉన్నారనీ ఈ కార్యసాధనలో వారు ఏ విధమైన కష్టనష్టాన్ని అయినా నిర్వహించటానికి సంసిద్ధంగా ఉన్నారనీ వల్లడించారు

యుద్ధ విరమణ శ్రేణి పొడవునా యూరీ ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలకు కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాం మహమ్మద్ నేడు హామీ ఇచ్చారు

యుద్ధ విరమణ శ్రేణి సమీపానగల ఉరీనగరంలో కొండజాతులవారి సభలో ప్రసంగిస్తూ శ్రీ బక్షీ రాష్ట్రప్రజలను కల్లోలంచేసే అవకాశం పాకిస్తానుకు లభించివ్వం అని విశదంచేశారు.

దురాక్రమణ ప్రాంతాలనుండి పాకిస్తానను వెళ్లగొట్టగల శక్తి భారతదేశానికి ఉందనీ, అలాంటి పర్యా భారతదేశం తీసుకోవటం న్యాయమైదీ చట్టబద్ధమైనదీ అయినా యుద్ధంద్వారా వివాదాలను పరిష్కరించటం భారతదేశ విధానంకాదని శ్రీ బక్షీగులాం మహమ్మద్ అన్నారు

కాశ్మీర్ విషయమై భారతదేశానికి వ్యతిరేకంగా ఇటీవల పాకిస్తాన్ విదేశాలలో చేసిన ప్రచారాన్ని ప్రస్తావించి శ్రీ బక్షీ మన పార్శ్వస్థానాధికారం ఇతరులు సంప్రతించవలసిన విషయంకాదు అని అన్నారు

ఉరీమండి రాష్ట్ర కార్యనిర్వాహక సభకు ఎన్నికైన రాజా అఫ్జల్ ఖాన్ మాట్లాడుతూ పాకిస్తాన్ దురాక్రమణలోని ప్రాంతాలను తిరిగి కాశ్మీర్‌లోకి తీసుకొనిరావటం విషయంలో సరిహద్దు ప్రజలు చాల పట్టుదలగా ఉన్నారనీ ఈ కార్యసాధనలో వారు ఏ విధమైన కష్టనష్టాన్ని అయినా నిర్వహించటానికి సంసిద్ధంగా ఉన్నారనీ వల్లడించారు

సాయుధ జర్మనీపట్ల రష్యా భయాందోళన

అర్థంలేనిదని రస్క్ భావం

వాషింగ్టన్ జూలై 27 మధ్యయూరపులో ముఖ్యంగా జర్మన్ల పునరాయుధీకరణవల్ల సోవియట్ భద్రతకు ప్రమాదం నిర్వడగలదన్న రష్యా భయాందోళనలు పాశ్చాత్య దృక్పథంతో చూస్తే కేవలం అసత్యమైనవిగనే అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ డీన్ రస్క్ నేడు చెప్పారు పరిస్థితిని ప్రశాంతంగా పరిశీలించటం కోసం అమెరికా, దాని మిత్రులు రష్యా వచ్చేవారంలోగాని వచ్చే నెలలోగాని సంప్రదింపులు ప్రారంభిస్తారనీ తాము భావిస్తున్నట్లు తెలిపారు బెర్లిన్ పైగూడా చర్చ జరిగే అవకాశాలు కలవన్నారు

ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ పాశ్చాత్యరాజ్యాల అగ్రనాయకుల సమావేశం జరిగేసూచన లేదని, అయితే అమెరికా బ్రిటన్ ఫ్రాన్సు పశ్చిమజర్మనీ విదేశాంగమంత్రులు వచ్చే నెలలో పారిసులో సమావేశమైనప్పుడు బెర్లిన్ చర్చకు రాగలదని వివరించారు నాటో రాజ్యాలు ఇంతవరకు ఇస్తున్న సహకారానికి అమెరికా సంతృప్తి చెందినదనీ తెలిపారు బెర్లిన్ విషయంలో ఇతోధిక ఐక్యతితో గట్టిగా వ్యవహరించగలన్న ఆశను వెల్లడించారు

రిజర్విస్టులనుకూడా మామూలుపనికి పిలిపించాలని ప్రభుత్వం నిర్ణయించే సూచనలున్నట్లు పశ్చిమ జర్మనీ రక్షణశాఖ సన్నిహితులు నేడు చెప్పారు రక్షణశాఖ ప్రతినిధి ఎకర్ నేడు మాట్లాడుతూ పాశ్చాత్య రక్షణ చర్యల గురించి నాటో కూటమి సరికిలవ ముగించిన పిదప గాని ఇలా రిజర్వులను పిలవవ అన్నది జరగబోదని వివరించారు పశ్చిమ జర్మనీకి ప్రస్తుతం నాటో నిర్ణయించిన సైన్యంలోనూరింట 80 వంతులవరకు కలదన్నారు

అమెరికా నిర్ణయం వివరణ

వాషింగ్టన్‌లో అమెరికా రక్షణశాఖ కార్యదర్శి శ్రీ రాబర్ట్ మెక్‌నమారా నేడు సెనెట్ సైనిక కమిటీ ఎదుట ఒక ప్రకటనచేస్తూ శ్రీ కెన్నెడీ ప్రకటించిన 2½ లక్షల రిజర్విస్టుల సమీకరణ ప్రస్తావించారు ప్రభుత్వం పాధ్యమైనంత కనిష్ఠ సాయిలో ఈ సమీకరణ జరపాలని సంకల్పించిందన్నారు

పోరాటదళాలను మరింతగా సమీకరించడానికి, ఇతోధికంగా ఆయుధాల సమీకరణలు కొనుగోలుకు అన్యత్రుడి అధికారమిచ్చే రెండుబిల్లులను సెనెట్ సైనిక సంఘం ఆమోదించింది



విజయవాడవద్ద రైల్వే వంతెనను చుంబిస్తున్న కృష్ణానది, 28 వ తేదీనాటి దృశ్యం

సైనికస్థావరాల ఖాళీ విషయమై అమెరికా పునరాలోచన

బెర్లిన్ సమస్యపై ఏర్పడినముప్పే కారణమట

వాషింగ్టన్, జూలై 28

బ్రిటన్‌లోని నాల్గింటితో సహా విదేశాలలోని 21 సైనికస్థావరాలను తొలగించేందుకు లేదా తగ్గించేందుకు చేసుకున్న నిర్ణయాన్ని అమెరికా పునః పరిశీలన చేస్తున్నది

పెంటగాన్ (అమెరికా సైనిక శాఖ ప్రధాన కార్యాలయం) ఉత్తర్వు చేసి దని రక్షణశాఖ ప్రతిధి గతరాత్రి చెప్పారు

బెర్లిన్ సమస్యపై పాశ్చాత్య దేశాలు ఎదుర్కొనేందుకు అమెరికా సైనిక శక్తిని ఎక్కువ చేసేందుకు ప్రెసిడెంట్ కెనెడీ తలపెట్టిన ఖర్చుకాన్ని సమర్థించి ఈ పునఃపరిశీలన జరుగుతున్నది

లేడిలా ఎగిరిన కొత్తవిమానం

బెంగుళూరులో నెహ్రూ సందర్శన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

బెంగుళూరు జూలై 28 ప్రధాని శ్రీ నెహ్రూ నేటి ఉదయం యిక్కడకు రాగానే భారత్ మొదటి శబ్ద వేగాధిగామి యుద్ధవిమానం (హంటర్ ఎఫ్ 24) 40 నిమిషాలపాటు విహరించటాన్ని తిలకించారు

తిరువాతి తమ అభిప్రాయ పేమని అడుగగా "అక్కలో ఈ విమానాన్ని చూడటం ఉల్లాసంగా వుంటుంది గాలిలో ఎగురుతున్న లేడిలా వుంది అని. ఆశ్చర్యంతో కూడిన తోటతో ప్రధాని చెప్పారు

"ఈ విమానంయొక్క సామర్థ్యం చాలా ముఖ్యమైంది పాంతికి విజయాల విషయంలో భారత్ భవిష్యత్ కు యిది చిహ్నం మాత్రమే"

డాక్టర్, మన యువకులతో సహా ఈ విమానం విజయవంతగా నిర్మించడంలో పాల్గొన్న మనందరికీ యిది గర్వకారణం చీఫ్ టెస్ట్ పైలట్ బిగ్ కమాండర్ జాన్ కూడా ఈ విమానాన్ని నడపటం గర్వకారణం ఈ విమాన నిర్మాణంలో పనిచేసిన యువకులు, హిందూస్థాన్ విమాన కర్మాగారం వారు అభినందనీయులు అని శ్రీ నెహ్రూ పత్రికా విలేఖరులకు చెప్పారు

కేంద్రమంత్రి శ్రీ కె వి రెడ్డి మైసూర్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప గార్లు కూడా ప్రధానికి విమానశాలియందు స్వాగతి చెప్పారు

సభాపతి శ్రీ యస్ ఆర్ కాంతి అగ్యక్షుడు, శ్రీ కె వి అరసప్ప మంత్రులు, తిదితర ప్రముఖ అధికారులు అనధికారులు విమానశాలియందికి వచ్చి 'యుద్ధవిమాన విహారాన్ని' చూచారు

తిగవాతి ప్రధాని శ్రీ నెహ్రూ భారతి వైమానికదళం చేసిన గౌరవాభివందనను స్వీకరించారు. నేటి మధ్యాహ్నం రెండవ యంత్రి పరికరాల ఫ్యాక్టరీకి శ్రీ నెహ్రూ ప్రారంభోత్సవం చేస్తారు

ప్లాట్ ఫారంపై స్త్రీ ప్రసవం!

బెంగుళూరు జూలై 27 ఇటీవల కావేరి వరదల నీళ్ళతో మునిపోయిన రైల్వేస్టేషన్ ప్లాట్ ఫారంపై ఒక స్త్రీ ప్రసవించింది

మైసూరుజిల్లా యిడకూర్య గ్రామంను కావేరి వరదలు ముంచివేస్తుండగా గ్రామీణులంతా ప్లాట్ ఫారాలపై తల దాచుకున్నారు ప్లాట్ ఫారంమీదనే స్త్రీ ప్రసవించడం జరిగిందని తెలియవచ్చింది ప్రభుత్వానికి తెలియచేసి సమస్యను తరగించే విషయాల్లో యిదొకటి అని మైసూరు వర్క్స్ శాఖమంత్రి శ్రీ వీరన్నగౌడ్ నేడు వాస్తవిశాసనసభలో తెల్పారు

బాయీ సాబ్

"కుటుంబ నియంత్రణ మీద హితోపదేశం చేయదలిచారా? తమరు పదేళ్లు ఆలస్యం చేశారని చెప్పడానికి చింతిస్తున్నాను మిత్రమా!

మండలి ప్రశ్నోత్తరాలు

బొగ్గు కొరతవల్ల రాష్ట్ర పరిశ్రమలలో పాంద్యం

పాలేరుపై చప్టా వంతెన

హైదరాబాదు, జూలై 27

రాష్ట్రంలో బొగ్గు సరఫరా సరిగా లేకపోవడం మూలంగా పరిశ్రమలు కొంతవరకు దెబ్బతిన్నాయని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి సంజీవయ్య నేడు శాసనమండలిలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ తెలియజేశారు

ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పరిశ్రమల ఫెడరేషన్ వారి విజ్ఞప్తికను ఈ సందర్భంలో వివరించి కందజేసినూ, బొగ్గు సరఫరాలు సరిగా జరగకపోవుటవల ఆజాంజాహీ జవుళి మిల్లులు గత నెలలో మూడురోజులు (26 27 28 తేదీలు) మూసివేయాల్సి వచ్చిందని ముఖ్యమంత్రి వెల్లడించారు

సింగరేణి బొగ్గుగనులనుంచి సరఫరా సరిగా జరుగకపోవడానికి మొదటి కారణం గత ఫిబ్రవరి 1960 లో సరఫరాచేసే విధ్యతిని మార్చడమని, రెండవది గనులలో అధికభాగం బొగ్గును రైల్వేలకు మళ్ళించడమని చెప్పారు పూర్వం బొగ్గు సరఫరా గనుల చేతుల మీదుగా జరిగేదని కాని యిప్పుడు ఆ నిర్వహణయావత్తూ రైల్వే అధికారులు చూస్తున్నారని, అదేవిధంగా దక్షిణరైల్వేకు అవసరమయిన బొగ్గును మునుపు బెంగాల్ బీహార్ నుంచి తెచ్చుకొనే వారనీ, కాని నూటికి 50 వంతులకు పైగా బొగ్గును సింగరేణినుంచి మళ్ళించుకుంటున్నారని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య తెలియజేశారు

ఈ విషయాన్ని కలకత్తాలోని బొగ్గు కంట్రోలరు దృష్టికి తీసుకువచ్చామనీ, బొగ్గు పంపిణీపై ఆధిపత్యాన్ని సింగరేణి గనుల కివ్వడానికి కంట్రోలరు అంగీకరించారనీ, యింకా చర్చలు జరుగుతోందనీ, శ్రీ సంజీవయ్య వివరించారు

ముఖ్యమంత్రి మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ రాష్ట్రంలో అవినీతి నిరోధకశాఖ కొనసాగిన్న నెలలో ప్రారంభించి వెల్లడించారు డిప్యూటీ పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్ శ్రీ ఎస్ విజయరంగం తో శాఖకు డైరెక్టరుగా వ్యవహరిస్తారనీ, గజెటెడ్, నాన్‌గజెటెడ్ అధికారులు ముఖ్యకార్యస్థానంలోను, జిల్లాలలోను పనిచేస్తారనీ ఈ శాఖకు సంబంధించిన తిదితిర వివరాలను ముఖ్యమంత్రి వెల్లడించారు

కృష్ణాజిల్లాలోని జగ్గయ్యపేట ముక్తేశ్వరం రోడ్డుపై 2 వ మైలువద్ద పాలేరునదికి అడ్డంగా వస్తావంతెన నిర్మాణానికి రు 8 59 లక్షలు మంజూరు చేశారనీ, ప్రాథమిక పనులన్నీ పూర్తయ్యాయనీ, సంవత్సరంలోగా పనులు పూర్తవుతుందనీ ముఖ్యమంత్రి మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ తెలియజేశారు.

1959 నవంబరు నెలలో మిర్యాలగూడా పాకాల ప్రధాన కాలువలో పిమెంటు పూల పెంకటి కట్టడంలో లోపంవల్ల నీరిలిపోయిందనీ పునర్నిర్మాణానికి రు 18 105 44 వ వి అవుతుందనీ ముఖ్యమంత్రి మరొక ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు లోపభూయిష్ట మయిన కాలువ పునర్నిర్మాణానికి బాధ్యుడయిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుపై హెచ్చరించడం జరిగిందని శ్రీ సంజీవయ్య వెల్లడించారు

వ్యాపారసూత్రాల ప్రాతిపదికగా వ్యవసాయాభివృద్ధి కార్పొరేషన్ నెలకొల్పడం కష్టసాధ్యమని వ్యవసాయోత్పత్తి అనేక నిర్దిష్ట అంశాలపై ఆధారపడి వుంటుందని రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి మరొక ప్రశ్నకు జవాబిస్తూ వివరించారు

అందగత్తెగా మారిన అర్జెంటీనా యువకుడు

బ్యూనస్‌ఎయిర్స్ జూలై 27

28 సంవత్సరాల వయసుకల పోస్టల్ గుమాస్తా శ్రీ లిండార్ వెగాస్ ఒక అపరేషన్ ఫలితంగా అపురూప సుందరిగా మారారు కొత్తపేరు లిలియాన్ బియాట్రిజ్ వెగాస్

"అపరేషన్‌తో నాకు అత్యధికానందమయినా హాయిగానున్నా టెలివిజన్ ఫ్యాషన్ మోడల్‌గా చేరి కరిగినవల స్థిని తిరిగి కూడబెట్టుకొంటాను అని వెగాస్ అన్నారు

సరిహద్దు రాష్ట్రాల భద్రతకు చర్యలు

శిక్షాస్మృతి చట్టంక్రింద ప్రత్యేక ప్రాంతాలుగా ప్రకటనకు సూచనలు

న్యూఢిల్లీ, జూలై 28 1961 శిక్షాస్మృతి సవరణ చట్టంక్రింద ప్రత్యేక ప్రాంతాలుగా ప్రకటింపదగిన ప్రాంతాలను గురించి శాలుసు సరిహద్దుర రాష్ట్రాలు సమర్పించిన సలహాలను కేంద్రప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు తెలుస్తున్నది

ప్రత్యేక ప్రకటిత ప్రాంతాలుగా ప్రత్యేకంపదగిన ప్రదేశాలను గురించి సూచించవలసిందిగా భారతప్రభుత్వం అస్సాం పశ్చిమబెంగాల్ ఉత్తర ప్రదేశ్ పంజాబ్ రాష్ట్రాలను కోరింది ఆయారాష్ట్రాలు ప్రస్తుతం తమ సలహాలను కేంద్రప్రభుత్వానికి అందజేశాయి

అంతర్జాతీయ సరిహద్దులకు ఆనుకొని ఉన్న ఏ ప్రాంతాన్ని అయినా ప్రత్యేక ప్రకటితప్రాంతంగా చేయటానికి శిక్షాస్మృతి సవరణచట్టం కేంద్రప్రభుత్వానికి అధికారం ఇచ్చింది

భారతదేశానికి రక్షణదృష్టి దృష్ట్యా అవసరమని తోస్తే ఆ ప్రాంతాలను ప్రత్యేక ప్రకటితప్రాంతాలుగా చేసే అధికారం భారతప్రభుత్వానికున్నది

పశ్చిమబెంగాల్ ప్రభుత్వం కూలింపాడ్ ప్రాంతాన్ని ప్రత్యేక ప్రకటిత ప్రాంతంగా చేయమని సలహా ఇచ్చింది అయితే ఈ ప్రాంతం అంతర్జాతీయ సరిహద్దు వెంబడి ఉన్నదా అనే విషయం తేలవలసిఉంది ఈ ప్రాంతం ఎక్కువగా టాన్‌లను ఆనుకొని ఉంది.

ఆంధ్రులపై కేంద్ర ప్రభుత్వ ఆర్థిక ఆంక్షలు

నదీజలాల, పరిశ్రమలపట్ల ఢిల్లీ సమతితల్లి వైఖరికి శాసనసభలో నిశిత విమర్శ

హైదరాబాదు, జూలై 27 కృష్ణా గోదావరీ జలాల పంపిణీ విషయంలో రాష్ట్రప్రభుత్వం దృఢవైఖరి అవలంభించాలని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వై ఈశ్వరరెడ్డి, గవర్నరుకు కృతజ్ఞతా తీర్మానంపై నేడు శాసన సమావేశంలో జరిగిన చర్చలో మాట్లాడుతూ గట్టిగా కోరారు

కేంద్రప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పట్ల 'ఎవతిల్లి ప్రేమ ఒలకబోస్తున్నదని అయన సహనిశితంగా విమర్శించారు

చాలాకాలంగా కేంద్ర నాయకులు ఆంధ్రులపట్ల యిదే వైఖరిని అవలంభిస్తున్నారు టూ ముందు ఆంధ్రరాష్ట్ర స్థాపన అటుపిమ్మట విశాలాంధ్ర నిర్మాణాన్ని వారు ప్రతిఘటించి వున్నారని శ్రీ ఈశ్వరరెడ్డి తెలిపారు

ఇప్పుడీ నదీజలాల సమస్యతో పాటు ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక కరణ విషయంలో వారు చూపుతున్న నిర్లక్ష్యం నిరాదరణ చూస్తే ఆంధ్రులపట్ల అరిక అంక్షలు విధించినట్లు అయిందని ఆయన అన్నారు

ఈ అంశాన్ని కోర్టుకు తీసుకుపోవాలని మైనారిటీ ఆలోచిస్తున్నందుకు శ్రీ వెంపటి పురుషోత్తం (స్వతంత్ర) ఆశ్చర్యం ప్రకటించారు ఈ వెదరింపులకు జడియకుండా మన ప్రభుత్వం సమైక్యంగా నిలబడే పక్షంలో అంతా చక్కబడుతుందన్నారు

శ్రీ తెన్నేటి విశ్వనాథరెడ్డి (స్వతంత్ర) మాట్లాడుతూ ప్రభుత్వం, కుల్హాతీ సంఘం వారికి ఆతిథ్య సత్కారాలు నిర్వహించి వారితో సహకరించేబదులు అసలు సంఘాన్ని బహిష్కరించి ఉండవలసిందని తెలియజేశారు

అతి త్వరలో

తుదుల్లను బలపరచుటయే గాక మనోహరమైన విడుపాటి నల్లని శోభమలను పెంపొందించును దీనితో చేర్చిన కొసరి వంపత్తివల్ల కేశములు ఊడిపోకుండగను చుండ్రు లేకుండగను నెరవకుండగను రీటా కాపాడగలదు

రీటామ కొబ్బరినూనెలోగాని మంచినూనెలోగాని కలిపి నిత్యం వాడండి తప్పకుండా మీ కేశములు నల్లబడతాయి దీనిని మీరు వారి మీ స్నేహితులకు కూడ విపాదు చేయండి

రీటా

రీటా కంపెనీ, మద్రాసు 1

మీ అవసరములకు కావలసిన
పైపులు మరియు ఫిటింగులకు
వెంటనే మాతో సంప్రదించండి

ది మద్రాసు సర్కిల్
పైప్ డీలర్స్ అసోసియేషన్ లిమిటెడ్
(దక్షిణ ఇండియాలో ఎస్ & ఎల్ పైపులకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు)
నెం 6, ఆర్మీనియన్ వీధి.
పోస్టు బాక్సు నెంబరు 1748, మద్రాసు-1
తంతి: 'GALVANIZE' ఫోన్ 3901 (8 లైనులు)

బ్రాంచీలు:
* దండూ బిల్డింగ్స్, నెం 1, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాదు (దక్కన్)
* నెం 4/6, బజార్ రోడ్డు, బట్టన్ కెఫే, కొచ్చిన్.
* టి ఎస్ నెం 10-764, బందర్ రోడ్, మంగళూరు
* 'గోకినేని బిల్డింగ్స్', రంగయ్య అప్పారావు వీధి, విజయవాడ-1
* 4/2, లేన్ కోర్టు రోడ్, కోయంబత్తూరు 1
* పోకర్ బిల్డింగ్సు, సిల్వర్ జూబిలీ పార్కు రోడ్, బెంగుళూరు-2

పత్తి నూళ్లు
చేతి మగ్గము, మర మగ్గము, అల్లిక మగ్గములకు
అన్ని రకములైన నూళ్లు లభించును
మధుర మిల్సు కంపెనీ లిమిటెడ్,
ఫోన్ 250 (8 లైనులు) మధురై తంతి: "HARVEY"
బిల్లులు మధురై, టుటికొరిన్, అలిబాసముద్రం
5,00 000 మరకదుళ్లు 100 నెం వరకు నూలు
పట్టయిచేయగల నూళ్లు: మడత నూళ్లు, చిక్కులేని నూళ్లు, అల్లిక నూళ్లు, కోకా, చీస్, కండె నూళ్లు, ఐలి మరియు మడత నూళ్లు, మడత నూళ్లకు క్రాస్‌బాల్ చుట్టలు నూలు తయారుచేయబడును.
ప్రత్యేకతలు: పగ్గములు — హీల్డు — కౌబాయ్స్ — నాడా
బెల్టింగ్ డక్ — టైర్ కార్డ్ — కుట్టు దారములు
పారిశ్రామిక వరకులు టైర్ కార్డ్ రాప్ షీట్సు—కాన్‌వాసెస్—
హోర్డ్ & సాఫ్ట్—డక్స్—మల్టీ—ప్లై & కార్డ్ నూళ్ళు
మేనేజింగ్ ఏజంట్లు:
ఏ. & ఎఫ్. హార్వీ లిమిటెడ్,,
ఫోన్: 420 (4 లైనులు) హెండర్సన్ బిల్డింగు, మధురై దక్షిణ ఇండియా తంతి: 'HARVE'

భారత విమానదళమునకు వైమానికులను ఎన్నుకొనుట

భారత విమాన దళమునకు వైమానికులు యెన్నుకొనుబడుదురు.

వయస్సు 17 నుండి 20 సంవత్సరములు (31-10-61 తేదీనాటికి 20 సంవత్సరములు వయస్సు నిండి వుండరాదు)

అర్హతలు పాంతిక వృత్తులకు ఎస్ ఎస్ ఎల్ సి, మెట్రిక్, లేక 10 వ స్టాండర్డు, లేక దానికి సమానము సైన్సు, లెక్కలతో పూర్తిచేసినట్లు గా రింపబడిన హైయ్యర్ సెకండరీ స్కూలునుండి సర్టిఫికేటు పొందియుండవలెను (గ్రూప్ V వృత్తులకు మెట్రిక్ పరీక్షు కొనివారు అర్హులు పారికి పాధారణ ఇంగ్లీషు వ్రాయుటకు మాట్లాడుటకు తెలిసివుండవలెను. శరీర పరిమాణములు: కనీసపు ఎత్తు 5' (బి ఎఫ్ పోలీసు మరియు జి టి ఐ లకు 5'6'' మరియు ఎం టి డ్రైవర్లకు 5'5'') కనీసపు తూకము 105 పౌనులు. ఛాతీ కొంత 30'' విస్తరించినతో 32'' పొడుగు కంటె చూపు, వినికిడి, ఆరోగ్యము కలిగివుండవలెను. అభ్యర్థుల యొన్నిక, ఎయిర్ ఫోర్స్ ఆఫీసరుగారు పెట్టే పరీక్షలయం దు తీర్ణతపై ఆధారపడియుండును. అర్హులైన అభ్యర్థులు తమకు సమీపమందలి యీ క్రింది తెలిపిన కేంద్రములలో తమ స్వంత ఖర్చులతో అయా తేదీలయందు స్వయంగా హాజరు కాగోరడమైనది. వారివద్ద యీ క్రింది డాకుమెంట్లు ఒరిజినల్‌లో వుండవలెను (ఎ) విద్యార్హతలు తెలుపు సర్టిఫికేట్లు (బి) గజిటెడ్ ఆఫీసరు నుండి పొందిన కడపటి సర్టిఫికేటు లేక కడపట చదివిన విద్యాసంస్థ అధికారినుండి పొందిన సర్టిఫికేటు (గడచిన ఆరుమాసముల లోగా పొందియుండవలెను) (సి) ఎస్ ఎస్ ఎల్ సి సర్టిఫికేటులో పుట్టిన తేదీ మరి తేదీలలో పైన పేర్కొనబడిన యెడల, ఆధారపడదగా చదివిన స్కూలు లేక కాలేజి అధికారినుండి పై తేదీ సరియైన ఇంగ్లీషు తేదీలో తెలుపు సర్టిఫికేటు (డి) 18 యేండ్లు వయస్సుకు తక్కువగా నున్న అభ్యర్థులు తమ తల్లిదండ్రులనుండి గానీ, పోషకులనుండి గాని అనుమతి పత్రము దాఖలు చేయవలెను ఇందులో పేర్కొనబడియున్న సర్టిఫికేటు తమకు సమీపమందలి ఎయిర్ ఫోర్సు రిక్రూటింగ్ ఆఫీసు వారినుండి పొందవచ్చును

షరా: (1) దరఖాస్తుఫారములు పెట్టెకి పోలుమలో మాత్రమే యివ్వబడును (2) ఒక దఫా యెన్నుకొనుటకై హాజరైన విఫలులైన అభ్యర్థులు మరల హాజరు కావచ్చును కాని గడచిన యెన్నిక తేదీకి మరల హాజరగు యెన్నిక తేదీకి మధ్య ఆరునెలల వ్యవధి వుండవలెను (3) మొదటిదినము యెన్నికలో నెగ్గిన వారి తరువాతి యెన్నికలకు అర్హులు ఇట్లు ఎన్నుకొనబడిన అభ్యర్థులు తర్వాత పరీక్షులకై పెట్టెకి పెంటరవద్ద 3 లేక 4 దినములు అదనముగా తమ స్వంత ఖర్చులతో ఉండవలసివచ్చును; ఈ క్రింద తెలిపిన తేదీన గాక ఇతర దినములలో యీదఫాకు అభ్యర్థులు ఎన్నుకొనబడరు.

అభ్యర్థుల ఎన్నిక కార్యక్రమము

ఏర్ ఫోర్స్ రిక్రూటింగ్ ఆఫీసరు, ఏర్ ఫోర్స్ స్టేషన్, తాంబరం, ఏర్ మెన్ సెలెక్షన్‌కు.

తేది	వేళ	పరీక్షు జరుగు స్థలము
8-8-61	పా॥ 3 గం॥	ట్రావెలర్స్ బంగళా, రాజుబాధపురం
12-8-61	పా॥ 3 గం॥	ట్రావెలర్స్ బంగళా, రైమూరు
16-8-61	ఉ॥ 8 గం॥	ఎ ఎఫ్ ఆర్ ఓ వారి ఆఫీసు, తాంబరం

ఏర్ ఫోర్స్ రిక్రూటింగ్ ఆఫీసరు, ఇన్ ఫెంట్రీ రోడ్ ఎండ్, హైగ్రౌండ్స్, బెంగుళూరు

ఏర్ మెన్ సెలెక్షన్

2-8-61	ఉ॥ 8 గం॥	ఎఎఫ్ ఆర్ ఓ. ఆఫీసు, బెంగుళూరు.
8-8-61	పా॥ 3-30 గం॥	ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీసు, ఎర్నాకులం.
17-8-61	పా॥ 3 గం॥	గవర్నమెంటు హైయ్యర్ సెకండరీ స్కూలు, మెర్కారా (కూర్గు)
20-8-61	ఉ॥ 8 గం॥	సెంట్ అలాయిసెస్ కాలేజి, మంగళూరు

DA 271(7)/61

ఆస్ట్రేలియాలో భారత్ క్రికెట్ క్లబ్ జట్టు పరాటన

జి ఎస్. రామ్‌చంద్‌కు నాయకత్వం

బొంబాయి, జూలై 27

వచ్చే జనవరిలో ఆస్ట్రేలియాలో పర్యటించగల క్రికెట్ క్లబ్ ఆఫ్ ఇండియా జట్టుకు పూర్వపు భారత టెస్టు క్రికెట్ జట్టు కెప్టెన్ శ్రీ జి ఎస్ రామ్‌చంద్ నాయకత్వం వహించనున్నారు

క్రికెట్ క్లబ్ ఆఫ్ ఇండియా జట్టులో ఇంకా క్రింది ఆటగాళ్ళు కలరు:

ఆప్టే బోదరులు, బుధన్ (వైస్ కెప్టెన్), అరవిందర్, రిషి మోడి, సుదన్ రాయజీ (వికెట్ కీపర్-మేనేజర్), హకీం ఇబ్రహీం, కిషన్ మన్‌సూబాలా, రాజ్ సింగ్, హనుమంత్ సింగ్, చత్రపతి సింగ్ ఇంద్రజిత్ సింగ్ (వికెట్ కీపర్), అలి అబ్రహాం, ఏ వి కెల్వాడే, అర్ జి అమెర్.

ఫాస్ట్ బౌలర్ విజృంభణ

ఆస్ట్రేలియా 4 కు 124 లారేచే 64

మాంచెస్టర్, జూలై 27 నేడిక్కడ ఇంగ్లండు, ఆస్ట్రేలియాలకు ప్రారంభమైన కాల్లబ టెస్ట్ క్రికెట్ పోటీలో "టాస్" గెలుచుకొన్న ఆస్ట్రేలియా బ్యాటింగ్ ప్రారంభించగా ఇంగ్లండు ఫాస్ట్ బౌలర్ల ధాటిని ఎదుర్కొనజాలక కచ్చిండి తొలివికెట్లు త్వరత్వరగా పడిపోయినా, వర్షంమూలాన రెండున్నర గంటలమాత్రమే కాస్త సేపటి తరువాత 20 నిముషాల మాత్రమే కొనసాగినా ఆస్ట్రేలియా బ్యాటింగు 124 పరుగులు గావించింది

మొదట "పిచ్" వేగవూరితమైన ఆటకు అనుకూలంగా లేదు. మధ్యాహ్నం వేళకు కొంత అనుకూలంగా తిరిగింది ఫాస్ బౌలర్లకు కొంత ప్రోత్సాహమిచ్చింది అయినా బ్యాట్స్‌మెన్ కూడా తెగించి ఆడేందుకు ఉత్సాహం కంతులైనారు

టూమన్, పాడన్, ఫ్లేవల్, జెన్కిన్స్ (ఫాస్ బౌలర్లు) లను ఆస్ట్రేలియా బ్యాట్స్‌మన్ ఎదుర్కొనవలసి వచ్చింది ఒక సందర్భంలో పాడన్ ఫ్లేవల్ ల ధాటికి ఆస్ట్రేలియన్ బ్యాట్స్‌మెన్ కకావికలు కావడం పరుగులు చెయ్యడం మహా కష్టమైనది

పోటీపోటీలో మరొక విశేషం శ్రీ లారే (మొదటి బ్యాట్స్‌మన్) 64 పరుగులు చేసి ఔట్ కాకపోవడం

ఇంతకుముందు జరిగిన మూడు టెస్టు పోటీలలో ఆస్ట్రేలియా, ఇంగ్లండులు రెండు ఒకటి గెలుచుకొన్నవి ఒకటి "డ్రా" అయినది

కాల్లబ టెస్టులో మొదటిరోజు ఆట అయిపోవే సరికి స్కోర్లు వివరమిది

ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్స్ కాలబ్ వికెట్లకు 124 లారే (ఔట్ కాలేదు) 64, సింప్సన్ 5-4, హార్వే-19 ఒనీల్-11, బర్జే 16, బూత్ (ఔట్ కాలేదు) ఆరు, ఎక్స్‌ట్రాయిలు-5.

వికెట్లు పడిన దశలు-1-8, 2-51, 3-89, 4 106

ఇంకా బ్యాట్ చెయ్యవలసిన వారు మూర్ వేవిడ్సన్, కెనా, గ్రేగ్, మెకెంజీ

ఇంగ్లండు: రామసుబ్బారావు, ఫుల్లర్, డెక్స్టర్, మే, బారింగ్టన్, ట్రూమన్, ముర్రే, అలెన్, ట్రూమన్, పాడన్, ఫ్లేవల్

నేడు ట్రూమన్ 55 పరుగులకు ఒక వికెట్, పాడన్ 85 పరుగులకు రెండు వికెట్లు, ఫ్లేవల్ 28 పరుగులకు ఒక వికెటు పడ్డ పరిస్థితి

ఆర్సినల్స్‌పై గ్రాస్ హాపర్స్ గెలుపు

హైదరాబాద్ ఫుట్‌బాల్

హైదరాబాద్, జూలై 27 నేటి పాయంకాలమిక్కడ ఫతేమైదానంలో మొదటిడివిజన్ లీగ్ ఫుట్ బాల్ టూర్నమెంటులో గ్రాస్‌హాపర్స్, హైదరాబాద్ ఆర్సినల్స్‌పై 3-0 గోలులతో గెలుచుకొంటింది

యూసఫ్ హబీబ్ అబ్దుల్లా, అహమ్మద్ కిలా ఒకగోలు చేశారు

3 మైళ్ళ పరుగు: కొత్త రికార్డు

పాక్‌పట్టన్, జూలై 27 న్యూజిలాండ్ పరుగు ప్రవీణుడు శ్రీ మురే హాల్బర్గ్ మొన్న రాత్రియిక్కడ మూడు మైళ్ళ దూరాన్ని 13 నిమిషాల 10 సెకండులలో పరుగిడి మొత్తంప్రపంచానికి కొత్తరికార్డు సృష్టించారు

పూర్వపు రికార్డు 13 నిమిషాల 10 8 సెకండులు

రాష్ట్రపతి ఆరోగ్యానికి చీరాలలో పూజలు

చీరాల, జూలై 26: రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ ఆయురారోగ్యాలను కోరుతూ పురవైద్యులు శ్రీ దల్లా వీర రాఘవయ్య (కాంగ్రెసు కార్యదర్శి) స్థానిక భీమలింగాంబా దేవేంద్ర మల్లీశ్వర స్వామి వారి శివాలయంలో అభిషేకం చేయించారు సాయంకాలం గాంధీజీ విగ్రహం వద్ద ప్రార్థనలు కూడా చేయించారు

అభివృద్ధి నిరోధకమైన ఆమరణ నిరాహారదీక్ష

తారాసింగ్ కార్యక్రమం: పంజాబ్ ప్రజలకు ముఖ్యమంత్రి కైరాన్ విజ్ఞప్తి

చండీఘర్, జూలై 27 పంజాబీ సుభా విషయంలో మాస్టర్ తారాసింగ్ ప్రారంభించనున్న ఆమరణ నిరాహారదీక్ష ఈ అభివృద్ధి నిరోధకమైనదనీ, నిర్బంధకరమైనదనీ పంజాబ్ ప్రజలు ఆదీక్షకు దూరంగా ఉండాలని అభ్యర్థిస్తూ పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్ సింగ్ కైరాన్ నేడొక ప్రకటన చేశారు

నిక్కచ్చి రాష్ట్రం కావాలని కోరుట ఉన్మాదమని మాస్టర్ తారాసింగ్ అన్నారనీ, ఆ పరిస్థితిలో ఆయన పూనుకున్నదీక్ష పంజాబీ సుభా పేరుతో అధికారం కొరకు ఆడుతున్న కపటనాటకం మాత్రమే కొనుండనీ శ్రీ కైరాన్ అభిప్రాయ పడారు

తన రాజకీయ పుటెత్తులకు అమృత్‌సర్ లోని స్వర్ణ దేవాలయాన్ని కార్యస్థానం చేసుకోవాలని మాస్టర్ తారాసింగ్ నిర్ణయించటంవల్ల ఆయన పూనుకున్న నిరశనదీక్షను ఒక తీవ్రసమస్యగా రూపొందించారని శ్రీ కైరాన్ అన్నారు

శ్రీ తారాసింగ్ తన అనుచరులతో కలిసి తన బాధలను ప్రజాస్వామ్య సూత్రాలకూ ఆచారాలకు విరుద్ధంగా మిగిలిన వారిపై బలవంతంగా ప్రచరింపజేయ దూస్తున్నారని శ్రీ కైరాన్ అన్నారు

భాషా సమస్య విషయం ప్రస్తావించి శ్రీ కైరాన్ పంజాబీభాష అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేయగలిగినంత కృషినీ చేస్తున్నదనీ ఈ సందర్భంగా గత సందర్శనత్సరాలలో జరిగిన కృషి కన్నా ఇటీవలి కొద్ది సంవత్సరాలలో ఎక్కువ కృషి జరిగిందనీ శ్రీ కైరాన్ అన్నారు

పంజాబ్ ద్విభాషా ప్రాంతంగానే ఉంటుందనీ, జాతీయభాష అయిన హిందీ పరిస్థితికి భంగం ఉండదనీ శ్రీ కైరాన్ ఈ ప్రకటనలో వివరించారు

ది ఈస్టర్న్ షిప్పింగ్ కార్పొరేషన్ లిమిటెడ్,
మద్రాసు-కాగవట్టనం/స్రీలంక
S.S. "ఫ్లీట్ ఆఫ్ మద్రాస్"
మద్రాసు నుండి 18-8-61 తేదీనను
కాగవట్టనం నుండి 21-8-61 తేదీనను
పై నౌక ప్రయాణమైపోవును
మద్రాసులో నౌక ఎక్కు ఏర్పాట్లు ఉదయం 10 గంటలకు వార్తు క్వేలో ప్రారంభమవును నౌక పా॥ 3 గంటలకు రేవు వదలును. ఏజంట్లు
కే పి వి షేక్ మహమ్మద్ రావర్ అండ్ కంపెనీ
41, లింగిశెట్టివీధి, మద్రాసు-1
ఫోన్ 4972 తంతి "Eastshipco

జగత్యాల తాలూకా న్యాయవాది హత్య

విరామ తీర్మాణం నిరాకరణ

హైదరాబాద్, జూలై 27 కొద్ది రోజుల క్రితము జరిగిన కరీంనగరి జిల్లా జగత్యాల తాలూకా న్యాయవాది హత్యగూర్చి నేడు రాష్ట్రశాసన సభలో విరామ తీర్మాణము రాగా దానిని ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య ప్రకటన అనంతరం సభాపతి శ్రీ కాళేశ్వరరావు నిరాకరించారు తీర్మానమును కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ సి హెచ్ రాజేశ్వరరావు ప్రతిపాదించారు

న్యాయవాది శ్రీ జి రామచంద్రారెడ్డి హత్యగూర్చి చర్చించుటకు సభా కార్యక్రమమును వాయిదా వేయాలని శ్రీ రాజేశ్వరరావు కోరారు జూలై 17వ తేదీన మధ్యాహ్నం ఇంటికి తిరిగి వస్తుతూవుండగా పొడిచి చంపి వేశారని చెప్పారు

బతికి పల్లి గ్రామ కక్షియి, పాతి కత్తితో ఇలితముగా ఈ హత్య జరిగినట్లు ఈ సంఘటనను గూర్చి వివరిస్తూ ముఖ్యమంత్రి చెప్పారు గ్రామ కక్షులో ఒకకక్షి న్యాయవాదికి రామచంద్రారెడ్డి పోదరులనీ వారు ఎగరకక్షకు వ్యతిరేకముగా జగత్యాల కోర్టులో కొన్ని కేసులు నిర్వహించారనీ ఈ సందర్భంతో ఇద్దరు వ్యక్తులు అరెస్టు చేయబడ్డారనీ, ఇంకా ఈ విషయం దర్యాప్తులో వున్నదనీ ముఖ్యమంత్రి తెలియజేశారు

పార్లమెంటు పడవల్లో లుమంబా పక్షీయులు

పరిస్థితి అనుకూలమైతే లియోపాల్డ్‌విల్లికి గిజెంగా రాక

లియోపాల్డ్‌విల్లి, జూలై 26

కాంగో పార్లమెంటు ప్రథమ సమావేశంలో ఉభయ సభల అధ్యక్షులనూ తిరిగి అధికారులనూ ఎన్నుకున్నారు లుమంబా అనుయాయి, లుమంబాకు చెందిన జాతీయ కాంగోలీ ఉద్యమ ప్రముఖ నాయకుడుఅయిన శ్రీ జోసెఫ్ కసంగో పార్లమెంటులోని ప్రతినిధుల సభకు తిరిగి ఎన్నికైనారు శ్రీ బి కొమెరికో సెనెట్ సభకు ఎన్నికైనారు

ఈ విషయాన్ని ఐక్యరాజ్యసమితి ప్రతినిధి ఒకరు నేడు వెల్లడించారు

ఉపాధ్యక్షులు, కార్యదర్శి పదవులూ లుమంబా అనుకూల వర్గాలకు లభించాయి అయినా వీరిలో కొందరు లుమంబా అభిప్రాయాలను తమకు తమే ఖచ్చితంగా అన్వయించేవారవటానికి లేదని ఇక్కడి రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు

సెనెట్ ప్రథమ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన ఎం ఐసాక్ కలోంజీ శ్రీ జోసెఫ్ సెజ్వేకు చెందిన బాలుబకత్ పార్టీకి సంబంధించిన వ్యక్తి ఇతడు ఉత్తర కటాంగా ప్రతినిధి పార్లమెంటు సెక్రటేరియట్‌కు మరొక బాలుబకత్ సభ్యుడు ఎన్నికైనాడు

తీవ్ర జాతీయవాది లుమంబా అనుచరుడు అయిన శ్రీ జోసెఫ్ కసంగో పార్లమెంటు ప్రతినిధుల సభకు తిరిగి అధ్యక్షుడుగా ఎన్నికకావటంతో బాలుబకత్‌ల మద్దతు లేకపోయినా తమకు దిగువసభలో అధిక సంఖ్యాబలంకలదని లుమంబా వర్గం అందరా వాస్తవమైనదని ఋజువైంది

అయితే నిన్నటి పార్లమెంటులో జరిగిన ఎన్నికలలో లుమంబావర్గానికి సెనెట్‌లో బలంలేదని తేలిపోయింది అక్కడి బాలుబకత్‌లు ప్రతిపక్షాలవారితో కలిశారు

సెనెట్ అధ్యక్షుడు ఉపాధ్యక్షులిరువురూ లుమంబా వ్యతిరేకమైన రాజకీయకక్షులకు సంబంధించినవారే

మమిషి ప్రభుత్వం స్థానంచే ఉద్దేశ్యంతో కాక విరుద్ధపక్షాల బలాబల ప్రదర్శనతో కాంగోపార్లమెంటు ప్రారంభమైనదని పరిశీలకులు భావిస్తున్నారు

సంపూర్ణంగా లుమంబా అనుయాయులతోకూడిన మంత్రివర్గానికి లుమంబా అనుయాయులు దిగువసభలో నండి విశ్వాసం చూరగొనినా ఎగువ సభ విశ్వాసాన్ని పొందలేదనీ ఇంగువల్ల క్లిష్ట పరిస్థితి కొనసాగగలదనీ భావిస్తున్నారు

తాను ప్రతిపాదించే మంత్రిమండలి ఉభయసభల విశ్వాసాన్ని చూరగొంటుందని పూర్తి విశ్వాసం చిక్కిలేనే కాని స్టాన్లీవిల్లీ అభివేత లుమంబా అనుయాయి అయిన ఆంటోయిన్ గిజెంగా లియోపాల్డ్‌విల్లీకి రారని తెలుస్తున్నది

పార్లమెంటు సమావేశం ఇప్పుడు అధికారిక్యా ప్రారంభం అయిందో కాలేదో తాము చెప్పజాలమని ఐక్యరాజ్యసమితి ప్రముఖులొకరు అన్నారు పార్లమెంటు సమావేశాన్ని అగ్యక్షుడు కపువుబా ప్రారంభించవలసి ఉంది

ఐక్యరాజ్యసమితి దళాల భాగిరక్షణలో లువేనియం విశ్వవిద్యాలయంలో కాంగో పార్లమెంటుసమావేశం ప్రారంభమైంది సమితి లోని ఒక ఫ్రెంచి ఉద్యోగి తిరుగు అధికారపత్రం కాపుండా విశ్వవిద్యాలయ ఆవరణలో ప్రవేశించి అక్కడి కాపలా కాస్తున్న సమితిదళాలను ఫోటో తీసివంకుకు అతణి వెంటనే ఉద్యోగంనుండి తొలగించినట్లు సమితి వర్గాలు వెల్లడించాయి ఈ ఫ్రెంచి ఉద్యోగిని అనుమతిలేకుండా ఆవరణలోకి ప్రవేశించనిచ్చిన సమితిలో నూయార్క్‌కు చెందిన భిన్నజాతీయులను తిరిగి న్యూయార్క్‌కు పంపివేశారు.

కటాంగా ఎదానంపై విదేశాంగ మంత్రి ప్రకటన

పారిస్, జూలై 26 కాంగో పరిస్థితి కటాంగా తన వ్యక్తిత్వాన్ని నిలబెట్టుకోవాలని కోరుతున్నదనీ కాంగో పార్లమెంటు చర్చనీయాంశాలను చూచేవరకూ కటాంగా కాంగో పార్లమెంటు సమావేశంలో పాల్గొనదనీ కటాంగా విదేశాంగమంత్రి శ్రీ ఎవరెస్టే కింబా నేడిక్కడి ప్రకటించారు

అధ్యంతరంలేదని, అయితే మండలిలోని 11 మంది సభ్యులు సమితి లోని 100 మంది సభ్యుల ఆర్థికస్తోమతను, విలువగట్టి భాగ్యతిలు విప్పగించటవల్ల జరగ నిర్వహణదని కొప్పారు శాంతి పరిరక్షణకుగాను ఖర్చులు, వాటి విభిజన, సభ్యుల వాటా, వగయిరా అన్నీ సమితి సర్వసభలో దేనిని నిర్ణయించాలని శ్రీ ఝా సూచించాడు ఈక్రింది ప్రతిపాదనలను శ్రీ ఝా చేసినట్లు తెలిసింది

చెల్లించవలసిన తాహతుకు అనుగుణంగా మదింపుజరగాలి 800 డాలర్లులోపు తలకి ఆదాయంగల దేశాల విషయం ప్రత్యేకంగా చూడాలి వారి వాటా ఏదో కొంతకు వుండాలి జాతీయదాయం లెక్కకు తీసుకుని ఆదేశపు తాహతు ఎంతో తేల్చాలి

అంతర్జాతీయ శాంతిభద్రతలు కాపాడటంలో మండలి శాశ్వత సభ్యులకు ప్రత్యేక బాధ్యత వున్నది కనుక శాంతి పరిరక్షణ చర్యలకు తమవంతు బాగా చెల్లించాలి వారిపై 88 1/8 శాతం పర్చార్జీకూడా విధించాలి

దురాక్రమణచేసినదేశం లేదా శాంతి పరిరక్షణ చర్యలకు ప్రధానకారణమైన దేశం ఆదేశంగా చెల్లించాలి ఫలానా దేశం దురాక్రమణచేసింది, లేక అల్లర్లు, నిర్గత్యంబల కలోలం రెచ్చగొట్టింది, అన్న విషయం తేల్చవలసింది సమితి సర్వసభలో 2/3 వంతు సభ్యులు ఈ శాంతి చర్యలవలన ప్రయోజనంపొందే దేశంకూడా అదనపు సొమ్ము చెల్లించాలి

ఖర్చుపై గట్టి పర్యవేక్షణ, అదుపు నిమిత్తం ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయాలి

పైనపేర్కొన్న సూత్రాలు ఏటా 10 కోట్ల డాలర్ల ఖర్చుమించని సందర్భాలలోనే వర్తింపచేయాలి చాలా ఎక్కువఖర్చుకాగల సర్వకాల అమలు జరిగేటప్పుడు ఆఖర్చును తాత్కాలిక ప్రాతిపదికగా పరిగణించాలి

సమితి శాంతిరక్షణ ఖర్చులో సభ్యత్వ దేశాల వాటా

జాతీయ ఆదాయాన్ని తాహత్తున బట్టి నిర్ణయించాలని 'ఝా' సంఘం సూచన

ఐక్యరాజ్యసమితి, జూలై 26:

శాంతిపరిరక్షణకై సమితి సాగించే కార్యకలాపాలకు సమితిసభ్యులంతా తమవంతు చెల్లించాలని అది సభ్యుల సమష్టిబాధ్యత కావాలని భారతదేశం సూచించినట్లు తెలిసింది కాంగోలో సమితి ఎదుర్కొన్న ఆర్థికచిక్కులవంటివి ఇకముందు సంభవించకుండా సమితిని రక్షించే దుకుగాను ఒక పథకాన్ని భారతదేశం వివరించింది

ఈ ప్రతిపాదనలను భారత దేశపు శాశ్వతప్రతినిధి శ్రీ ఎం జక్ ఝా నేడు సమితి ప్రణాళిక, బడ్జెటు, విధానాల పరిశీలక బృందం సమావేశంలో తెలిపారు ఈ బృందానికి శ్రీ ఝా అధ్యక్షులు కాంగో ఖర్చులను రప్పాయి, ఫ్రాన్సులు చెల్లించవని కరించాయి

ఆదృష్ట్యా సోవియట్ అభ్యంతరాలను శ్రీ ఝా వివరించి ఈ బృందం సమితి ఉపాంగం మాత్రమే నని, సమితికగల అర్హతలు, హక్కులు గురించి చర్చించగలదని ప్రయోజనం వుండదని తెలిపారు భిన్నదేశమండలికి మాత్రమే ఏ ఖర్చుఅయినా మంజూరు చేసే హక్కు ఉన్నదని సోవియట్ వాదన

దీన్ని గురించి శ్రీ ఝా మాట్లాడుతూ భిన్నదేశమండలిని సంప్రతించటానికి అభ్యంతరంలేదని, అయితే మండలిలోని 11 మంది సభ్యులు సమితి లోని 100 మంది సభ్యుల ఆర్థికస్తోమతను, విలువగట్టి భాగ్యతిలు విప్పగించటవల్ల జరగ నిర్వహణదని కొప్పారు శాంతి పరిరక్షణకుగాను ఖర్చులు, వాటి విభిజన, సభ్యుల వాటా, వగయిరా అన్నీ సమితి సర్వసభలో దేనిని నిర్ణయించాలని శ్రీ ఝా సూచించాడు ఈక్రింది ప్రతిపాదనలను శ్రీ ఝా చేసినట్లు తెలిసింది

చెల్లించవలసిన తాహతుకు అనుగుణంగా మదింపుజరగాలి 800 డాలర్లులోపు తలకి ఆదాయంగల దేశాల విషయం ప్రత్యేకంగా చూడాలి వారి వాటా ఏదో కొంతకు వుండాలి జాతీయదాయం లెక్కకు తీసుకుని ఆదేశపుతాహతు ఎంతో తేల్చాలి

అంతర్జాతీయ శాంతిభద్రతలు కాపాడటంలో మండలి శాశ్వత సభ్యులకు ప్రత్యేక బాధ్యత వున్నది కనుక శాంతి పరిరక్షణ చర్యలకు తమవంతు బాగా చెల్లించాలి వారిపై 88 1/8 శాతం పర్చార్జీకూడా విధించాలి

దురాక్రమణచేసినదేశం లేదా శాంతి పరిరక్షణ చర్యలకు ప్రధానకారణమైన దేశం ఆదేశంగా చెల్లించాలి ఫలానా దేశం దురాక్రమణచేసింది, లేక అల్లర్లు, నిర్గత్యంబల కలోలం రెచ్చగొట్టింది, అన్న విషయం తేల్చవలసింది సమితి సర్వసభలో 2/3 వంతు సభ్యులు ఈ శాంతి చర్యలవలన ప్రయోజనంపొందే దేశంకూడా అదనపు సొమ్ము చెల్లించాలి

ఖర్చుపై గట్టి పర్యవేక్షణ, అదుపు నిమిత్తం ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయాలి

పైనపేర్కొన్న సూత్రాలు ఏటా 10 కోట్ల డాలర్ల ఖర్చుమించని సందర్భాలలోనే వర్తింపచేయాలి చాలా ఎక్కువఖర్చుకాగల సర్వకాల అమలు జరిగేటప్పుడు ఆఖర్చును తాత్కాలిక ప్రాతిపదికగా పరిగణించాలి

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1-50 సా॥ 7
ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1-30 సా॥ 6; రా॥ 9]

ఆదివారం, జూలై 30

హైదరాబాదు (ఎ)
(405 4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-40 భక్తి రంజని విజయవాడ రిలే) 7-15 అమరవాణి విజయవాడ రిలే) 7-30 భగవత్ 7 45 సంగీత శిక్షణ 8-15 హిందీ వార్తలు 8 30 ఇండియన్ మ్యూజిక్ ఇన్‌స్ట్రుమెంట్స్ 8-35 సుబ్రహ్మణ్య సంగీత్ 8-45 పిల్లలకు పాటలు 9-00 బర్త్‌డే పార్టీ 9-30 దేవేంద్ర మద్దేశ్వర్ వేణువు 10-00 విలాయత్ హుసేన్‌ఖాన్

మ॥ 1-00 రంగవల్లి స్త్రీల కార్యక్రమం 1-45 విరామ సంగీతం 2 00 ఫ్రాంటియర్ సర్కస్ సంగీత్ 2-10 ఉ వా 2 20 బాల విశోదం 8 00 విప్రనారాయణ నాటిక

పా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 'నగరవాణి 7 15 కన్నడ శ్రోతలకు 7-30 అజంతా హిందీ రూపకం 8-00 చిత్రసీమ 8-30 ఎమ్ జె రావు సరస్వతీ వీణ 9 15 ఉ వా 9-45 హిందూస్థానీ సంగీత కచేరీ అభ్యర్థులైన ప్రేక్షకుల సమక్షంలో 11-15 వాతావరణ సూచన

హైదరాబాదు (బి)
(49 02 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ వలె 8 45 పప్పు సోమేశ్వరరావు వీణ

మ॥ 12 30 ఎ వలె 2 10 శాస్త్రీయ సంగీతం 2-20 ఎ వలె

(60 12 మీటర్లు)

సా॥ 6-00 ఎ వలె 6 15 గ్రామస్థుల కార్యక్రమము 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 పప్పు సోమేశ్వరరావు, వీణ 8-00 ఎ వలె 9-15 పి భగవతీరవి ప్రసంగం 9-30 ఎ వలె 10-30 ప్రసారసమాప్తి

విజయవాడ
(357 1 మీటర్లు)

ఉ॥ 6 30 సుప్రభాతం 6 35 భక్తి రంజని భక్తిగీతావళి ఆర్ బాలసరస్వతీదేవి 6 55 ప్రసార విశేషాలు 7 15 అమరవాణి సంస్కృతి కార్యక్రమం 7 30 శ్రీనగరం జనకృతి-మూన్నాయం 7 45 సంగీత శిక్షణ 8-15 హిందీ వార్తలు 8 30 పాలిల్లి చిన్నపిల్లల కార్యక్రమం

మ॥ 12-30 అంబటిపూడి శ్రీరామమూర్తి వయొలిన్ 1 00 లక్ష్మీశంకర పూరియాధ్వాశ్రీ 1 30 లలిత సంగీతం ఉగాదిపాటలు 8 00 కదంబ కార్యక్రమం (హైదరాబాద్ రిలే)

సా॥ 6 10 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వా 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7 15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 కల్పలతి-శ్రోతలు కోరిన పాటలు 8-00 కె రంగస్వామి వయొలిన్ 9 15 లలిత సంగీతం 9-30 ఢిల్లీ నుండి రిలే) 9-45 ఎ ఐ ఆర్ వాద్యబృందము 10-00 అంబటిపూడి శ్రీరామమూర్తి వయొలిన్ 10-30 ప్రసారసమాప

కావలెను

అనుభవము కల్గి బి ఎ, బిగ్రేడు, అర్హతలు కల్గి హైడ్ మిస్ట్రెస్, సాహిత్యగోష్ఠి తక్కువ విద్యార్థినీ అర్హతలలో పర్యవేక్షణ మరియు పోషణకు దరఖాస్తులు కరస్పాండెంటు, యస్ బి యస్ జనియర్ కళాశాల, వికటంరీగూడెము, తణుకు 5-8-61 లోపుగ పంపుచూ, కాపీలు ఇన్స్పెక్టర్ ఆఫ్ గిరిజన్ స్కూల్స్, విశాఖపట్నం-3 కు పంపగలెను పోస్టు మినర్వస్ పోస్టుకు స్త్రీ అభ్యర్థినులు మాత్రమే దరఖాస్తులు పెటుగా వలెను కరస్పాండెంటు



శ్రీశైల జీర్ణోద్ధరణ నిధి

ఉదారంగా విరాళాలు ఇచ్చి నిధి సేకరణను జయప్రదం చేయండి

శ్రీశైలం జగద్విఖ్యాతిగాంచిన దివ్యక్షేత్రం ఈ పుణ్యక్షేత్రం భక్తకోటికి ఇంకా బాగా అందుబాటులోకి రావాలన్నా, భక్తులు తదితరులు ఏటికి ఏడాదీ దీన్ని సందర్శించేభాగ్యం కావాలన్నా ఈ మహాక్షేత్రంలో అనేక సౌకర్యాలు, వసతులు ఏర్పడవలసిన అవసర ఎంతైనా వున్నది కనీసం 12 లక్షల రూపాయలైనా వుంటేనే గాని ఈ పని నేరవేరదని భావించి ప్రభుత్వం ప్రత్యేక పంపు నియామకం ద్వారా శ్రీశైల మల్లికార్జున స్వామి పునరుద్ధరణ కార్యక్రమాలపానికి ఉద్యమించింది పరమపవిత్రమైన ఈ మహాక్షేత్ర జీర్ణోద్ధరణకై జరుగుతున్న నిధి సేకరణ కమిటీని విత్తరణ శీలురైన పిన్నలు పెద్దలు, భక్తులు సంస్థలు, యథాశక్తి విరాళాలు ఇచ్చి జయప్రదం చేయవలసిందని ఆంధ్రపత్రిక విజ్ఞప్తి చేస్తున్నది

నేటి విరాళాలు

మద్రాసు, జులై 28 శ్రీశైల భ్రమరాంబా మల్లికార్జున స్వామి పునరుద్ధరణ నిధికి నేడు ఆంధ్రపత్రిక కార్యాలయానికి చేరిన విరాళాలు

రు స

పి రామకృష్ణయ్య
డి యస్ పి విజయపురిజార్ 185-00
టి బాలనాగయ్యచెట్టి
కర్నూలు 116-00
సి యస్ రావు
న్యూఢిల్లీ-5 100-00
బాలకృష్ణగౌడ్ అండ్ కో
బోధన్ 51 00
కాళ్ళకూరి వెంకటపరసయ్య
మర్నేనిపురి 25 00
కె వ్యాసరావు, చాగలమర్రి 17-00
ఉప్పలవాయిమల్లగౌడ్, బోధన్ 16-34
బి హెచ్ సుబ్బరాయకవి
బరంపుర 16-00
అమర పురుషోత్తం కృష్ణమూర్తి
అండ్కో, ఉప్పుగుండూరు 11-11
పప్పాప్పలరామన్న, పెనుగొండ 11-11
కాసినబుల్లి శేషయ్య
వాడపాలెం 10-00
కె శంకరన్, ఆదోని 10 00
మల్లా సత్యనారాయణ, ఏలూరు 10,00
అవకాపల్లి —
,, దొడ్డి వెంకటరమణ 2 00
,, సూర్యనారాయణ 2 00
,, సుమలక్ష్మి 2 00
,, మాణిక్యమ్మ 2-00
,, లక్ష్మీకాంతం 2 00
వంగ శ్రీరామకృష్ణారెడ్డి
బోళ్ళపాడు 10-00
అర్ నీలకంఠరెడ్డి
చెస్తవారపేట 10 00
పత్తివాగలక్ష్మమ్మ, నంద్యాల 10-00
టి రామయ్యశెట్టి కొత్తచెరువు 10 00
కె శంకరనారాయణ, బసంపల్లి 10 00
రాజాస్వామి, మొగలికుగుడు 10-00
పి సత్యనారాయణశెట్టి
బాయుడుపేట 10-00
చివుకులసీతి, బొంబాయి-22 10 00
కె వి రాఘవయ్య, అత్తిగూడు 5 00
కాకరం నాగేంద్రప్ప, గూడూరు 5-00
పోరెడ్డి వెంగలరెడ్డి
పందికొట్టూరు 5-00
మూదలం శివయ్య, దండువారిపల్లె 5 00
బి వి పి పారథి, చెరువు 5-00
పెట్టెము వెంకటయ్య
పోరుమామిళ్ళ 5-00
పి డబ్ల్యు డి సూప ఇం
ఆఫీసు డ్రాయింగుశాఖ సిబ్బంది
నెల్లూరు 5 00
గోవరపు పానకాలరావు
అంబాజీపేట 5-00
జి లక్ష్మీనరసింహం వెంకటగిరి 5 00
టి లక్ష్మయ్య, ఆళ్ళగడ్డ 5-00
వారణాసి నృసింహసిద్ధారితి
ఎంజీపురావుపేట 5-00
బి పి పీరారెడ్డి, యం అగ్రహారం 5-00
కె వి సుబ్రహ్మణ్యం
విడవలూరు 5 00
వారణాసి రమణయ్య, బొబ్బిలి 5-00
ముక్కామల మూపరావు
ఎనమలకుదురు 5-14
బోటు రాజారావు
జానాయణపురం 5 00
జి రామచంద్రప్ప
యస్ హనుమాపురం 5 00
రాంపూరు గంగాగౌడ్
బోధన్ 5-56
అంబాల రాఘవులు, బోధన్ 5 56
యాగ వెంకట సుబ్బారెడ్డి
కొమ్మనవారిపల్లి 5-00
గాజిపల్లి సుభద్రారావు
జంషెడ్పూరు 9 5 00
కె లక్ష్మీనారాయణ
టాటానగర్ 5-00
మూరం పర్వతయ్య, యూడికి 5-00
యం వి కొమరాజు
మెంటాడ 5-00
శిష్టా వెంకట సుబ్బరాయశర్మ
గూటాల 3-00
పి యల్ నరసింహారావు
పొట్లదురి 3 00
బొల్ల శ్రీరాములు, మార్టేరు 3-00
గంటి వెంకటరావు
తూ గో అనతివరం 2 05
నూకల వెంకటేశ్వరశర్మ
అనతివరం 2-25
వాడుల భ్రమరాంబ, నడవపల్లి 2-00
గంగిరెడ్డి సురురెడ్డి, ఎడవులపర్తి 2-00
పసం లక్ష్మయ్య, కైకారం 2-00
రావిపాటి పేరయ్య,
నాగన్నపాలెం 2-50
పరిమి సుబ్బారావు, పేరవరం 2 00
మద్దిపోటి రామచంద్రరావు
పేరవరం 2 00
మద్దుల అయ్యన్న, పేరవరం 2-00
బొర్రుపోలు సత్యం, పేరవరం 2-00
ఓగుగంటి బత్తయ్యశెట్టి
కాళహస్తి 2-00
టి వెంకటేశ్వరరావు, ఏలూరు 2 00
వర్తకోట వెంకటసుబ్బమ్మ,
పెడన 2 00
కె వి సుబ్బారావు, రాజమండ్రి 2 00
బి కోదండపాణి, అమ్మనబ్రోలు 1 00
వి సీతారామయ్య
అమ్మనబ్రోలు 1-00
బి లక్ష్మీదేవి, గొరగనమూడి 2-02
బొబ్బిలి
యస్ వి రామం 2-00
బి మంగరాజు 2-00
వి అప్పలస్వామి 2-00
కె రామారావు 2 00
కె సరపోలీయ ప్రాకర్ 2-56
నూలు వాగభూషణం, అలంపూరు 2-00
కోదాటి రంగనాయకులు
పేరవరం 1-00
సుమ్మన లోవరాజు, పేరవరం 1-00
పి శివరామకృష్ణమూర్తి, తెనాలి 1 00
దిండుకూరి గోపాల రంగస్వామి
కర్నూలు 1 00
చల్లావరసింహమూర్తి, పేరవరం 1-00
,, అప్పలసూర్యనారాయణ
కైకరం 1-00
శాస్త్రి నారాయణమూర్తి
పేరవరం 1 00
డి యస్ రెడ్డి, నాపాడ 1-00
పలాస:
పరపాట వాసుదేవరెడ్డి 1 00
కె నీలకంఠం 1-00
బి నాగన్న, నంద్యాల 1 00
జి యస్ శాస్త్రి, కవుతరం 1-00
పుల్లా మహంకాళిరావు, ఏలూరు 1-00
కె వి చిరంజీవిరావు
తాళ్ళపూడి 1-05
తిలగాన అప్పన్న, ఉదయపురం 1-00
ఎన్నింటి దానురెడ్డి, ఉదయపురం 1-00
జె మురళీధర్, నీరనికి 1-00
ఎ సుబ్రహ్మణ్యం
ఉప్పల్ కార్నర్ 1-05
ర్యాలి లింగమూర్తి, భీమవరం 1 00
ఆదిరి జి రమణరావు, తెనాలి 1- 00
యం రామయ్యశెట్టి, కదిరి 1-00
కూర్మాల వెంకటసుబ్బారావు
నూతలపాడు 1 00
మెస్సర్స్ కౌరమూరి మోహన్
పందరపు-భీమవరం 1-16
యల్ వి శివారెడ్డి
కొండమనయానిపాలెం 1-00
బోధన్
ముంగా బాలగౌడ్ 1-00
వి పోతాగౌడ్ 1 25
మూర్నేని గంగయ్య
తిప్పయపల్లి 1-00
నగరిమాకయ్య, కలకత్తా-13 1-00

గమనిక

[మనిఆర్డర్ల ద్వారా నేడు అందిన రు 568-46 ల తేలూకు విరాళాలను రేపు ప్రకటించడమవుతుంది]

అవకాపల్లి
వంకాయల కామరాజు 5-00
కె యస్ ప్రసాదరావు 1-00
విజయవాడ
బి వి భరసింహం 4 00
ఈనని జాగేశ్వరరావు 1 00
ఇల పావులూరి
ఆది నారాయణమూర్తి 1-00
చివుకుల ప్రభాకరశాస్త్రి 1 00
పల్లూరి నరసింహారావు 1-00
పి శ్రీమన్నారాయణ 1-00
టి అప్పారావు 1-00
కోరుమిల్లి
పలపాక సూర్యనారాయణ
మూర్తి 1 00
,, మంగాయమ్మ 1-00
,, పల్లంరాజు 1-00
పలపాక వెంకట సత్యనారాణ
మూర్తి, పెద్దాపురం 1-00

వాకాడు పాఠశాల

శ్రీ గోపాలరెడ్డి ప్రశంస హాస్టలుబ్లాకు ప్రారంభం

(స్వకీయ విలేఖరి)

నెల్లూరు, జూలై 29: కేంద్రమంత్రి డాక్టర్ వెజగాడ గోపాలరెడ్డి వాకాడులోని సంక్షేమ హాస్టలు కొత్తబ్లాకు ప్రారంభోత్సవం ఆదివారం ఆయన అక్కడకు రాగానే హాస్టలు మేనేజరు శ్రీ ఎస్ బాలకృష్ణారెడ్డి స్వాగతం చెప్పారు ఈ సందర్భంలోనే ఆయన అయిగుగురు అభ్యర్థులతో ప్రారంభమైన ఈ హాస్టలు ప్రస్తుతం 1400కుండికి నిలయంగా అభివృద్ధి చెందినదీ వివరించారు ఇప్పుడున్న హైస్కూలును సర్వాంగసాధక పాఠశాలగా మార్చు చేయాలని, ఒక పారిశ్రామిక శిక్షణ కేంద్రాన్ని, ఉపాధ్యాయ శిక్షణ కేంద్రాన్ని కూడా నెలకొల్పి, విద్యార్థుల విద్యను ఒక కొలిక కొనిరావాలని జరుగుతున్న యోచనలను వివరించారు

శ్రీ గోపాలరెడ్డి ఇక్కడ ప్రసంగిస్తూ ఈ సంస్థ అభివృద్ధికి కృషి చేస్తున్న వారిని అభినందించారు వెనకబడిన వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధకు ఈ సంస్థ ఉత్తమ నిదర్శనంగా వున్నదంటూ దేశంలోని వారందరికీ ఈ సంస్థను చూపవలసివుంటుందన్నారు

నెల్లూరు జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షులు శ్రీ ఎస్ చంద్రశేఖరరెడ్డి ఈ హాస్టలు ఈ ప్రాంతాన్నంతటిని ప్రసిద్ధికి తెచ్చినదన్నారు పార్లమెంటు సభ్యులు శ్రీ కేబాల లక్ష్మీనరహరిరెడ్డి ఈ సంస్థలోని విద్యార్థులు నిరంతరం సంతృప్తితోను, సంతోషంగా వున్నట్టు కనిపిస్తారని, వారు సర్వతోధాలా అభివృద్ధికి రావాలని చెప్పారు

వాకాడులో పశువైద్యశాలకు, శంఖుస్థాపన చేసి 14 గృహాలతో వున్న యానాదీలకాలనీకి ప్రారంభోత్సవాన్ని కూడా శ్రీ గోపాలరెడ్డి చేశారు

కాళహస్తిలో కలరా అయిదుగురు మరణం

కాళహస్తి జూలై 28 నాలుగు రోజులుగా కాళహస్తి టవున్‌లోను, కొన్ని గ్రామాలలోను కలరా వ్యాధి ప్రబలింది ఏడుగురికి ఇది సోకగా అయిగురు మరణించినట్లు తెలుస్తున్నది (స్వ వి)

ముఖ్య గమనిక

నిధికి మనిఆర్డర్లు ద్వారా విరాళాలను ఈ విరునామాకే పంపాలి

శ్రీశైల భ్రమరాంబా మల్లికార్జునస్వామి ఉద్ధరణ నిధి
C/o ఆంధ్రపత్రిక,
7, తంబుచెట్టివీధి మద్రాసు 1

***

కవర్లలో డబ్బుపెట్టి పంపవద్దనికూడా మనవి ఇది తపాలా శాఖ నియమాలకు విరుద్ధం పైగా పక్రమంగా అందకపోయే ప్రమాదంకూడా ఉన్నది

శ్రీలంకలో ఆదాయంపై గరిష్ఠ పరిమితి

37 వేల రూపాయలుగా నిర్ణయం: ఆర్థికమంత్రిచే బడ్జెట్ ప్రతిపాదన

కొలంబో జులై 27 ఆదాయం పై గరిష్ట పరిమితి నిర్ణయించటం, శాలుసరి కాతం అభివృద్ధి పన్ను విధించటం ఈ సంవత్సరపు శ్రీలంక ప్రభుత్వపు బడ్జెట్ ప్రతిపాదనలోని విశేషాలు

ప్రతినిధుల సభలో బడ్జెట్‌ను ప్రవేశపెడుతూ ఆర్థికమంత్రి శ్రీ ఫిలిప్ గుణవర్ధన రాయ శేషాము మాట్లాడుచూ పన్నుల ప్రతిపాదనలు దేశాన్ని పోషిస్తూ సమాజ పథంలో ప్రగతిగమింప చేస్తాయని అన్నారు

అన్ని పన్నులు మినహాయింపగా వ్యక్తి నికర ఆదాయం సంవత్సరానికి 80 వేల రూపాయలకు మించకుండా గరిష్ఠ పరిమితిని నిర్ణయించాలని ఆర్థికమంత్రి తమ బడ్జెట్ ప్రతిపాదనలలో వివరించారు ఒక వ్యక్తిపై ఆధారపడిన వారు ఉన్న సందర్భాలలో ఆ వ్యక్తి ఆదాయపు గరిష్ఠ పరిమితి 40 వేల నుండి 56 వేల రూపాయల మధ్య ఉంటుంది

అదనపు ఆదాయాన్ని ప్రత్యేక సూపర్‌టాక్స్ రూపంలో వసూలు చేస్తారు అయితే ఇలా వసూలుచేసిన మొత్తంలో సగభాగాన్ని అభివృద్ధి బాండుల రూపంలో ఆయావ్యక్తులకు తిరిగి ఇస్తారు. ఈ బాండులపై 5 శాతం వడ్డీ ఇస్తారు ఈ బాండులపై పన్ను ఉండదు అయితే ప్రభుత్వాన్ని పొందిన ప్రాజెక్టులలో పెట్టుబడి పెట్టటం ద్వారా మాత్రమే ఈ బాండులను సొమ్ము చేసుకోవచ్చు

అలవెన్సులతో కలుపుకొని 300 రూపాయలకు మించిన వేతనాలను గ్రహించే వారిపై శాలుసరి కాతం అభివృద్ధి పన్ను విధిస్తారు అయితే ఈ పన్నువల్ల ఎవరి ఆదాయమూ 300 రూపాయలకు తగ్గదు

వృత్తి వాణిజ్యరంగాలలో స్వతంత్ర వృత్తిగలవారు సింహళీయులైతే 50 నుండి 350 రూపాయలవరకూ ఇతరులైతే 1000 రూపాయలూ రిజిస్ట్రేషన్ పన్ను చెల్లించవలసి ఉంటుంది

కుటుంబ పెద్ద పై ఆధారపడిన వారికి, పిల్లలకూగాను పన్ను మినహాయించే మొత్తాన్ని ఒక్కొక్క పిల్ల, లేక ఆధారపడిన వ్యక్తికి 1000 రూపాయలనుండి 500 రూపాయలకు తగ్గించారు

సంపద పన్ను నుండి ప్రస్తుతం మొదటి రెండు లక్షల నికర సంపదను మినహాయిస్తున్నారు ప్రస్తుతం ఈ మినహాయింపును రద్దు చేశారు

కొత్తబడ్జెట్‌లో వ్యవసాయదాయం పైన కూడ పన్ను విధించే ప్రతిపాదన ఉంది 20 ఎకరాలకు మించిన భూమి గలవారిపై ఈపన్ను విధిస్తారు

బ్యాంక్ ఆఫ్‌లోన్స్‌ను జాతీయం చేసే ప్రతిపాదనను కూడ ఆర్థికమంత్రి నేటి సమావేశంలో పెట్టి డించారు.

ప్రకటన

అన్ని విధములైన కలెక్టరేట్ పరీక్షలకు కోచింగ్ కొరకు, రిజిస్టరు అయిన వారికి మూడు వ్రాయడానికి బోర్డింగ్ ఫ్రీ దక్కు, పోస్టుబాక్సు 7608, కాంటా-28

3 వ వారం
సెలెక్ట్ మద్రాస్
రోజూ మ॥2-45, 6-15, 9-45 కు

గురుదత్
చౌద్విన్ కాచాంద్
(రెండు రీళ్ళ కలర్ ఈస్ట్‌మన్ కలరుతో)
గురుదత్, వహీదారెహమాన్, జానీవాకర్, రెహమాన్ నటించినది
ఆఖరి ప్రదర్శనం జయభేరి
ఆదివారం మ॥10 గం॥ (తెలుగు)



ఇ ఎస్ పటణావాలా, బొంబాయి-27 (ఇండియా)

రాయవరం	
సాగిరాజు సత్యవతమ్మ	2-00
యస్ యస్ బి పరతులు	2 00
కస్పా జగన్నాథపురం	
కర్రి రాము నాయుడు అండ్ బ్రదర్స్	5 00
పుట్టా అప్పలకొండ	5-00
గిడుతూరి సముద్రం	5 00
అవసరగడ్డి చంద్రశేఖరరావు	5 00
ఆడారి పెదబాపునాయుడు	1-00
పండం అప్పారావు	1-00
దొడ్డి మునిలి	1-00
భీశెట్టి పెదజగ్గునాయుడు	1-00
దొడ్డి వెంకటరమణ	1 00
మద్దాల కృష్ణమూర్తి	1-00
ఆడారి రామునాయుడు	1-00
బత్తుల వెంకయ్య	1-00
పెదపాటి చిట్టిబాబు	1-00
గట్టి మూలస్వామి	1 00
గిడుతూరి రాములు	1-00
మొల్లూరి పెడిశెట్టి	1-00
పాలకుర్తి పెంచన్న అండ్ సన్స్	2-00
పుట్టా సూర్యనారాయణగారి సన్యాసయ్య	1-00
అనంతపురం	
ఎంజేటి సుబ్బరామరావు	
భ్రమరాంబ	
వెంకటపని సీతాలక్ష్మమ్మ	
పెనోపల్లి లలితమ్మ	
సుమ్మర్ల జి రుక్మిణిఅమ్మ	
పమూరి పరశాదేవి	
ఎంజేటి రాయి సూర్యప్రసాద్	50-00
డి అప్పారావు, బొబ్బిలి	2-00
జి లక్ష్మీపతి, సికింద్రాబాదు	11 00
పైడిమర్రి సత్యనారాయణ	
కాకినాడ	5-00
ఒక భక్తుడు, మండపేట	3-00
మేడా శ్రీరామయ్యశెట్టి	
అండ్ బ్రదర్స్ బి కొత్తపోట	5 00
పి రామలింగయ్యశెట్టి	
అండ్ బ్రదర్ తుర్బాలకోట	2-00
మిట్టా ఇ-అర్ కె పీతా	
రామయ్య శ్రేష్ఠి అండ్ సన్స్	
పురబాలకోట	3-00
నేడు మని ఆర్డర్ల ద్వారా	
వచ్చిన మొత్తం	568 46
నేటి మొత్తం రు	1,581-17
పాత మొత్తం	14,769 64
వెరశి	16,350-81

మీ చిన్న ఆదాలు
పెద్ద మొత్తముగా
పెరుగుటకు వాటిని
బ్యాంక్ ఆఫ్ బరోడాలో
వేయండి
సేవింగ్స్ అక్కౌంట్ మీద
3% వడ్డీ
ఫిక్స్డ్ డిపోజిట్ల మీద కాలవ్యవధి ననుసరించి
5% వరకు వడ్డీ

బ్యాంక్ ఆఫ్ బరోడాలో సేవింగ్స్ అక్కౌంట్ ప్రారంభించుటకు ఒక్క రూపాయి మాత్రమే చాలును ఈ స్వల్ప పెట్టుబడితో కూడా మా సేవింగ్స్ అక్కౌంట్ సమకూర్చే అన్ని సదుపాయములను పొందుటకు మీరు అర్హులై వుందురు అనే మనగా—పాలీనా 3%వడ్డీ నోటీసు లేకుండా సం॥లో 52 సార్లు మీ ఖాతా నుండి ఎంత ఎక్కువ మొత్తమైనను తీసుకొనే అవకాశము మీరు మక్కువతో ఆశించే వస్తువులను కొనగలుగుటకు క్రమముగా ఆదాచేసే అవకాశము

బ్యాంక్ ఆఫ్ బరోడావారి ఫిక్స్డ్ డిపోజిట్లద్వారా మీ అవసరం మీద క్రమమైన ఆదాయాన్ని పొందగలరు ఒక సంవత్సరమునుండి 5 సంవత్సరముల కాలవ్యవధి వరకు మరియు అంతకంటే ఎక్కువ కాలమునకు కూడా ఫిక్స్డ్ డిపోజిట్లు స్వీకరింపబడును సంవత్సరములో రెండు సార్లు అనగా జూన్ 30వ తేదీని, మరియు డిశంబరు 31వ తేదీని వడ్డీ యివ్వబడును 5 సంవత్సరములు మరియు అంతకు పైబడిన కాలముగల ఫిక్స్డ్ డిపోజిట్ల పైన 5% అంత ఎక్కువ వడ్డీ మీకు లభించును

పూర్తి వివరములకు బ్యాంక్ ఆఫ్ బరోడావారి మీ దగ్గరలోనున్న బ్రాంచీని సంప్రదించండి

ది బ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్
(1908 లో స్థాపింపబడినది) హెడ్ ఆఫీస్ బరోడా
బ్రాంచీలు ఇండియాలో ప్రపంచపు పైగా మరియు తూర్పుఆఫ్రికా లండన్, బ్రిటిష్ గయానా మరియు ఎడీ దీవులలో బ్రాంచీలు కలవు
JWT 88-2379

జె.జె. గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్
బొంబాయి—ఆసియాలో చాలా పెద్దది
దీని నిర్మాణమందు 3,500 టన్నుల ఎసిసి సిమెంటు
ఉపయోగించ బడినది
ACC ది ఎసోసియేటెడ్ సిమెంట్ కంపెనీస్ లిమిటెడ్
ది సిమెంట్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్



గంటల పంచాంగం

శ్రీ ప్లవనామ సం॥ ఆషాఢ బ॥ విదియ
1961 సం॥ జూలై 29 శనివారం
శ॥ విదియ సా 5-55; ధనిష్ఠ సా 5-41; వర్జ్యం రా 12-6 ల 1 32 కు
బ॥ తదియ జూలై 30 ఆదివారం
ఆ॥ తదియ ప 2-29, శతభిషం ప 3-5; వర్జ్యం రా 8-54 ల 10 21 కు

ఆంధ్రపత్రిక

ఒనుకేయని యొపరించిన
కకకర యుత్రియము కన మనంబున కగు
కొరుకుకు పని పేయుటకి
కకాయుజము కకమధర్మపథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ ప్లవనామ సం॥ ఆషాఢ బ॥ విదియ
శ నివారం

బెర్లిన్

పశ్చిమ బెర్లిన్ కారణంగా తిరిగి ప్రపంచపరిస్థితులు ఉద్రేకం చెందుతున్నాయి. ఇంత వరకు నిరాయుధీకరణను గురించి మాట్లాడిన రాజ్యాలు, ప్రపంచంలో శాంతిని సంరక్షించడం కోసం పెద్దతాపత్రయాన్ని వెల్లడిస్తూవున్న రాజ్యాలు ఇప్పుడు యుద్ధాన్ని గూర్చి, ఆయుధాల పెంపకాన్ని గూర్చి, సైన్యాల అభివృద్ధినిగూర్చి మాటాడుతూ వున్నాయి ఇంతవరకు పశ్చిమ బెర్లిన్ వ్యవహారంమీద ఇంతటి ఉద్రేకం ప్రదర్శితమైంది ఎప్పుడూలేదు ఇప్పుడు అటు రష్యా తన సైన్యాన్ని తగ్గించడమానుకొనడమేగాక సైనికమైన ఖర్చులకు పూర్వంకన్నా 31440 లక్షల రూబుల్ల ధనం అధికంగా కేటాయించ దానికి నిశ్చయించుకుంది ఇటు అమెరికా పశ్చిమ బెర్లిన్ కోసం అవసరమైతే అణ్వస్త్రాలతోగూడా యుద్ధం చేస్తానంటూ, తన సైనికవ్యయాన్ని 4600 కోట్ల డాలర్లుదాకా పెంచ దానికి సన్నాహాలు చేసుకుంటున్నది ఈ మొత్తాలను రూపాయలలోకి తర్జుమాచేసి చెపితే రష్యా, ఇప్పుడు ప్రకటించిన అధిక మొత్తంతోసహా 6530 కోట్ల రూపాయలు, అమెరికా 21620 కోట్ల రూపాయలు ఈ సైనికవ్యయంక్రింద ఖర్చు పెట్ట దానికితలపడుతున్నాయి

దీనివల్ల తేలుతున్న అంశం ఇది అగ్రరాజ్యాలలో ఏఒక్క రాజ్యానికి నిరాయుధీకరణం మీద నమ్మకం లేదు 'ప్రపంచ పరిస్థితులు ఉద్రేకాలుతగ్గి చల్లబడడం ఇష్టంలేదు 20 లక్షల జనాభా మాత్రం వున్న పశ్చిమ బెర్లిన్ వ్యవహారాన్ని పురస్కరించుకొని ప్రపంచాన్ని అణ్వస్త్ర యుద్ధజ్వాలల్లో ముంచి పెయ్యడానికి కూడా వీరిలో ఎవరూ జంకును చూపించడం లేదంటే,ఇంతకంటే వేరే అర్థం ఇక్కడ కన్పించడంలేదు అయితే ఇక్కడ ఇంకో అర్థం కూడా ఈ అగ్రరాజ్యాల నాయకుల మాటలవల్ల వ్యక్తంఅవుతున్నది ఒకమూల యుద్ధం, యుద్ధం అంటూ, ఇంకోమూల శాంతి శాంతి అని కూడా వీరు అంటున్నారు అటు రష్యా యేమి, ఇటు పాశ్చాత్య రాజ్యాలేమి శాంతికోసమే తాము ఈ రకమైన పద్ధతిని అవలంబిస్తున్నట్లు చెబుతూ వున్నాయి అంతేగాక బెర్లిన్ సమస్యను శాంతియుతంగా పరిష్కారం చేసుకొనడమే తమ వాంఛితమని కూడా అంటున్నాయి

అయితే ఈ సమస్యను శాంతియుతంగా పరిష్కారం చేసుకోవద్దని ఎవరు అంటున్నారు? ప్రపంచం అంతా ఈ సమస్య శాంతియుతంగా పరిష్కారంకావాలనే కోరుకుంటున్నది కాని వున్నకష్టం అంతా ఇక్కడే కన్పిస్తున్నది పాశ్చాత్యరాజ్యాలు తాము చెప్పినట్టు ఈ సమస్య పరిష్కారం కావాలంటున్నాయి. తాను చెప్పినట్టు పరిష్కారం కావాలని రష్యా అంటున్నది మరి ఈ రెండు మార్గాలవల్ల, ఈ సమస్య పరిష్కారంకాదని తేలిపోయినప్పుడు (ఇంతకాలం దాకా అది ఆ ప్రకారం పరిష్కారం కాకపోవడమే ఇందుకు తార్కాణం) వారుగాని, లేక ప్రపంచంగాని తద్భిన్నమైన మార్గాన్ని - ఈ సమస్యను పూర్తిగా పరిష్కరించగల దానిని - గూర్చి ఆలోచించవలసిన అవసరం ఏర్పడుతున్నది ఎందుచేతనంటే, పశ్చిమ బెర్లిన్ సమస్య అన్నది, ఒక్క పాశ్చాత్య రాజ్యాలకు,రష్యాకు మాత్రమే సంబంధించిన సమస్య కాదు అది అఖిల ప్రపంచం చావు బ్రతుకులకు సంబంధించిన సమస్య అందువల్ల ఈ సమస్య మరీ చెడిపోకుండా చూచుకోవలసిన బాధ్యత ప్రపంచంలో అన్ని రాజ్యాల మీద, ముఖ్యంగా సమితిమీద, వున్నది

ఇంతకీ ఈబెర్లిన్ సమస్య అంటే ఏమిటి? రెండో ప్రపంచ యుద్ధం తర్వాత బెర్లిన్ నగరంలో నగభాగాన్ని రష్యన్‌లు, మరో నగభాగాన్ని పాశ్చాత్య రాజ్యాలు ఆక్రమించుకున్నాయి ఇప్పుడు ఈబెర్లిన్‌లో ప్రవేశించాలంటే పాశ్చాత్య రాజ్యాలు తూర్పుజర్మనీ గుండా ప్రయాణం చేయవలసివుంటుంది ఇంతవరకు ఆప్రయాణ సౌకర్యాలను కల్పించే అధికారం అంతా రష్యన్ చేతుల్లో వుంటున్నది ఇప్పుడు రష్యా - తక్కిన రాజ్యాలు కలిసిరానిపక్షంలో- తూర్పు జర్మనీతో శాంతిసంధి చేసుకొని, ఈ రహదార్లమీద పెత్తనాన్ని తూర్పుజర్మనీకి దత్తంచేస్తానంటున్నది 1961 లోగా ఈ పని చేసి వేస్తానంటున్నది ఇందులో వున్న రహస్యం ఏమిటంటే ఈ శాంతిసంధి అంటూ జరిగితే, పాశ్చాత్య రాజ్యాలు తూర్పు జర్మనీతో వ్యవహరించవలసి వుంటుంది. అనగా, తూర్పు జర్మనీనిగుర్తించవలసి వుంటుంది అదే పాశ్చాత్య రాజ్యాలకు ఇష్టంలేదు కాబట్టి తమ హక్కులకు భంగం వాటిల్లుతున్నట్లు వారు వాదిస్తున్నారు

ఇప్పుడు ఈ విషయాన్ని గూర్చి వీరు ఇంత తగాదా పడుతున్నా ఒక్క విషయంలో మాత్రం ఇటు పాశ్చాత్య రాజ్యాలు, అటు రష్యా గూడా ఒకే ధోరణి ప్రకటిస్తున్నాయి అది-ఈ సమస్యను శాంతియుతంగా పరిష్కారం చేసుకోవాలన్నకోర్కె అయితే ఈకోర్కె ఉద్దేశాలు అనేగాలులకు లోనైతే, దీపం ఆరిపోయినట్లు ఆరిపోతుంది అది జరగకుండా ప్రపంచం అంతా చూచుకోవలసి వుంది

ఇప్పుడు పాశ్చాత్య రాజ్యాల హక్కులు ఏవో పశ్చిమ బెర్లిన్‌లో వున్నాయంటే వాటిని గూర్చి రష్యాతో మంతనాలు జరుపుకోవచ్చు రష్యాప్రధాని కూడా "ఇందులో ఎవరిహక్కులకు భంగంలేని విధంగా, ఒకరి కంటే ఒకరికి అనుకూల్యం అంటూ ఏర్పడనివిధంగా" ఈ సంధిని వ్రాసుకోవచ్చు నంటున్నారు. మరి ఇప్పుడు కూడా రష్యాతో ఈ విషయాన్ని గూర్చి శాంతి సమాలోచనలకు దిగకపోవడం అంటే పాశ్చాత్య రాజ్యాలు చేస్తున్న ఆలోచన మేమో అర్థం కావడంలేదు అంతేగాక, జపాన్‌తో శాంతిసంధిని పాశ్చాత్య రాజ్యాలు ఏకదేశంగానే చేసుకున్నాయి. ఈ విషయాన్ని ఇక్కడ ఎవ్వరూ విస్మరించకూడదు కాబటి రష్యా, ఇప్పుడు, బెర్లిన్ విషయమై పాశ్చాత్య రాజ్యాలు జపానుతో చేసుకున్నట్లే, తూర్పు జర్మనీతో శాంతిసంధిని వ్రాసుకోవచ్చు అప్పుడు యుద్ధమే, మార్గం అని పాశ్చాత్య రాజ్యాలు అనుకుంటున్నాయా?

ఈ అన్నింటివల్ల తేలుతున్న విషయం ఇది ఇక్కడ వ్యవహారం అంతా ఇచ్చిపుచ్చుకొనడంగా జరగవలసివుంది పశ్చిమ బెర్లిన్‌లో తమ హక్కులను రక్షించుకొనడంకోసం పాశ్చాత్య రాజ్యాలు, ఈ జర్మనీ ఇప్పుడు ఒక్క జర్మనీ కాదని, రెండు జర్మనీలని గుర్తించవలసి వుంది

యుద్ధమా? శాంతా? అన్న సమస్య ఉదయించినప్పుడు కేవలదృష్టితో ఏ పనిచెయ్యడానికిలేదు సామంతో వ్యవహారం పరిష్కారం చేసుకోవలసి వుంటుంది

ఎగుమతుల వృద్ధికి ప్రత్యేక మంత్రి

మనుభాయ్‌షాకు విదేశీ వ్యాపారశాఖ

న్యూఢిల్లీ, జూలై 27 వాణిజ్య పరిశ్రమల మంత్రి శ్రీ కాసి రెడ్డి ఉపమంత్రులు నిర్వహిస్తున్న శాఖలలో కొన్ని మార్పులు చేయవలసినదిగా ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ, శ్రీ రెడ్డిని కోరినట్లు తెలుస్తున్నది పరిశ్రమల మంత్రి శ్రీ మనుభాయ్‌షాను విదేశీ వ్యాపార మంత్రిగా చేయాలనీ కేవలం ఎగుమతులను పెంపొందించటాన్ని గురించే ఆయన శ్రద్ధ వహించాలని శ్రీ నెహ్రూ సూచించారు.

ప్రధానమంత్రి నిన్న శ్రీయుతులు కాసి రెడ్డి, నిత్యానంద కనుంగో,మనుభాయ్‌షా,పటేల్ చంద్రలను వేరువేరుగా పిలిపించి మాట్లాడినప్పుడు ఎగుమతులను పెంపొందించే విషయంలో యింతవరకు జరిగిన పని తగినంత తృప్తికరంగానే ఉన్నదనీ, అయితే విదేశీ వ్యాపార విషయాలను యువకుడు ఉత్సాహవంతుడు అయిన వ్యక్తి చూస్తే బాగుంటుందనీ తెలిపి ఉన్నట్లు భావిస్తున్నారు

ఇంకా కొద్ది నెలాల్లోనే ఎన్నికలు జరుగనున్నందువల్ల మరో వారం రోజుల్లో పార్లమెంటు సమావేశం అవుతున్నందువల్ల, ప్రస్తుతర ఈ మార్పులు అంత అభిలషణీయం కాదని శ్రీ రెడ్డి, కొందరు ఉపమంత్రులు చెప్పినప్పటికీ శ్రీ నెహ్రూ వారితో ఏకీభవించలేదు

ఆగస్టు 8, 4 లేదీలనాటికిగానీ లేదా లోక్‌సభ సమావేశానికి ముందుగానీ యీ ఉపమంత్రులు ముగ్గురి మధ్య శాఖలను పునర్విభజించడం జరుగవచ్చునని అనుకుంటున్నారు.

శ్రీ షా, విదేశీ వ్యాపారంతోపాటు, పారంధిదళిలలో ఉన్న ప్రభుత్వరంగం ప్రాజెక్టులను కూడా చూస్తారు

శ్రీమతి ఎలెన్ రాయ్ హత్య కేసు

డెహరాడూన్, జూలై 27 శ్రీమతి ఎలెన్ రాయ్ హత్యకేసులో ముద్దాయిలు సుకేశ్‌చంద్రఛెట్టి, బసంతి కుమారిల విచారణను జూడిషియల్ మేజిస్ట్రేట్ శ్రీ కె యస్. భట్‌నగర్ నేడు పెపన్స్‌కు పంపారు.

తమ వైపు సాక్షులపేర్ల జాబితా సందర్శనేందుకు ముద్దాయిలకు మేజిస్ట్రేట్ 10 దినాల వ్యవధిని ఇచ్చారు.



తుంగభద్ర వరదలు

అదోనితాలూకాలో పది గ్రామాలకు పెద్దనష్టం

అదోని, జూలై 24 అదోనితాలూకాలో హల్వి పరిసర గ్రామాలు మేళికమూడు, కుంబూరు, మురళి గుడికంబాలకు గ్రామాలో తుంగభద్ర వరదవల్ల సుమారు 500 కుటుంబాలు నిరాశ్రయులైనారు. పల్లెలలో మూడు, నాలుగు అడుగులు నీరునిలిచింది మిత్తి భూములు కొన్ని చెడిపోయినవి

జిల్లాకలెక్టరు శ్రీ జి సత్యనారాయణశెట్టి అదోనీతాలూకా స్థానిక అర్ డి పి జి వి చలపతిరావు, తహశీల్దార్ భాషాంసాహెబ్, శాసన సభ్యులు టి జి తిమ్మయ్య హెచ్ సత్యనారాయణరావు, ఈ రక్షణాంజనిసార్ ఆయా గ్రామాల బీదకుటుంబాలకు రు 30 వంతునే పంచారు కర్నూలు రెడ్ క్రాసు సంఘం వారు పంపిన గుడ్డలు, స్థానిక రోటరీక్లబ్ వారు రు 800 విలువగల దుప్పట్లు బీదలకు పంచారు.

కోసిగిలో

ఇప్పటికి నాలుగురోజులుగా తుంగభద్ర వరదలవల్ల పది ఒడ్డు పంట భూములు, గడ్డివాములు యిండ్లకు అపారనష్టం కలిగింది ఆదవానితాలూకా కోసిగి పంచాయతీసమితి ప్రాంతంలో మ్యాలిగనూరు, కుంబలనూరు, బల్లూర్, ఆగసనూర్, కందుకూర్ మురళి, గుడికంబాళి గ్రామాలు జలమయమైనవి.

రెండురోజులు యేకధాటగా వర్షం పడింది ప్రజలు భయభ్రాంతులై బంధుమిత్రుల ఊళ్ళకి తలరాచుకొన్నారు ఇప్పటికే సుమారు 1500 ఎకరాలలో పంట పైరు నాశనమైనది 20 ఇండ్లకు పైగా కూలిపోయినవి. ముప్పైగడ్డివాములు పనికిరాకుండాకుళ్లిపోయినవి

కోసిగి సమితి ప్రెసిడెంటు శ్రీ పి ఒ సత్యనారాయణరాజు బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు మిగతా సిబ్బంది ఈ గ్రామాలలో పర్యటించారు. అదోని రెవిన్యూ డివిజనల్ ఆఫీసరుకూడాతన్చి స్థానికుల నష్టాలను అంచనా వేశారు

చిప్లిమా ప్రాజక్టుకు కేంద్రఋణం

న్యూఢిల్లీ, జూలై 27 హీరాకుడ్ ప్రాజక్టు రెండవదశలో చిప్లిమా విద్యుత్ ప్రాజక్టు నిర్మాణానికి కేంద్రం ఒరిస్సా ప్రభుత్వానికి రు 56 లక్షల 75 వేలు మొదట మూడు నెలలకు అప్పుగా మంజూరుచేసింది

76 వేల కిలోవాట్ల విద్యుత్తు ఉత్పత్తి అయ్యే ఈ ప్రాజక్టునిర్మాణం ఈ ఎండ్సరాంతానికల్లా పూర్తవుతుంది

శ్రీచిట్టా బాలకృష్ణశాస్త్రిమృతి

బందరు, జూలై 28 ప్రముఖ విద్యావేత్త శ్రీ చిట్టా బాలకృష్ణశాస్త్రి నిన్న ఇక్కడ మరణించారు వయస్సు 65 భార్య, కుమారుడు, కుమార్తె కలరు కొంతకాలంగా అనారోగ్యంగా వున్నారు. శ్రీ బాలకృష్ణశాస్త్రి అయిదేళ్ళు వాడు స్థానిక హిందూకళాశాల చరిత్ర ప్రధానాధ్యాపకులు రిటైర్ అయినారు విద్య, హంపీకోసేవ, సాంస్కృతిక కార్యకలాపాలలో నిమగ్నులై వున్నారు హంగకవేద పాఠశాల కార్యదర్శిగా ప్రాచీన విజ్ఞానాభివృద్ధికి కృషిచేశారు

రాష్ట్రాలకు కేంద్రం ఇచ్చే ఆర్థిక సహాయం

రెండవసంఘం సిఫార్సుల మొత్తాలకు తగ్గవని శ్రీ చాందా హామీ

న్యూఢిల్లీ, జూలై 27 పచ్చే అయిదు సంవత్సరాలలోను కేంద్రప్రభుత్వం రాష్ట్రాలకు కేటాయించే మొత్తాలు, ద్వితీయ ఆర్థిక విచారణసంఘం (పైనాన్సుకమిషన్) సిఫార్సుచేసిన వాటికంటె తగ్గవని మూడవ ఆర్థిక విచారణ సంఘం అధ్యక్షుడు శ్రీ పి. కె చాందా చెల్లడించారు

విభిన్నరాష్ట్రాలు సమర్పించిన విజ్ఞప్తిపత్రాలను పరిశీలించినమీదట యీ సంఘం ఈ కేటాయింపులకు ఒక న్యాయమైన మూర్తాన్నిరూపొందిస్తుందని పత్రికా విలేఖరులు గోష్ఠిలో ప్రసంగిస్తూ శ్రీ చాందా తెలియజేశారు

ఈసంఘం అప్పుడే ఎనిమిదిరాష్ట్రాలను దర్శించిందనీ, అక్టోబర్ 15వ తేదీకల్లా మిగతారాష్ట్రాల పర్యటనను కూడా ముగించి గోరుతున్నదనీ మూడవ ఆర్థిక విచారణసంఘం అధ్యక్షుడు చెప్పారు

డిశెంబర్ 15 నాటికి తమ సంఘం నివేదిక రాష్ట్రపతికి అందవచ్చునన్నారు.

బహుభాషాబట్టి యీ కేటాయింపులు జరగాలని కొన్ని రాష్ట్రాలవారుచించగా రెవిన్యూవసూళ్లు ప్రాతిపదికగా కేటాయింపులు జరగాలని మరికొన్ని రాష్ట్రాలు కోరి ఉన్నాయంటూ వీటిలో ఏ ఒకటీ కేటాయింపులకు ప్రాతిపదికా కాజాలదనీ అయినా యీ సూచనలను రెంటినీ పరిశీలించటం జరుగుతుందనీ శ్రీ చాందాహామీయిచ్చారు

రాష్ట్రాలు తమ స్వంత సాధన సంపత్తిని సమీకరించుకోకుండా, ఆర్థిక సహాయానికి కేవలం కేంద్రంమీద ఆధారపడితే అది చాలా దురదృష్టకరమైన పరిస్థితి కాగలదన్నారు.

రాష్ట్రపతి పునరారోగ్యం

న్యూఢిల్లీ, జూలై 28 రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ రాత్రి సుఖంగా నిద్రపోయారు మొత్తం మీద ఆయన ఆరోగ్యపరిస్థితి సంతృప్తికరంగా వుందని నేటి ఉదయం 8 గంటలకు విలువడిన 'వైద్యుల ప్రకటన'లో పేర్కొన్నారు ప్రకటనలో రాష్ట్రపతి స్వంతి డాక్టరు కర్నల్ యస్ యస్ మైత్రి సంతకం చేశారు

డా॥ ప్రసాద్ సంతృప్తికరంగా కోలుకుంటున్నారని వైద్యులు గత రాత్రి యంత్రం ప్రకటించారు రక్తం ఎక్కించిన 24 గంటలకు నిన్న ఆయన రక్తాన్ని పరీక్షించగా ఫలితాలు సంతృప్తికరంగా వున్నవని, తూర్పిమా లేదని తేలినట్లు వైద్యులు చెప్పారు

ఉప రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్, ప్రధాని శ్రీ నెహ్రూ, కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ యస్ నంజప్పలింగప్ప, శ్రీ జయప్రకాశ్ నారాయణ్, ఆచార్య కృపాలనీ, సర్దార్ ప్రతాప్ సింగ్ కైరాన్, శ్రీ మొరార్జీ లాల్ సుఖదియా ప్రభృతులు నర్సింగ్ హోంకు వెళ్లి డా॥ ప్రసాద్ ఆరోగ్యాన్ని గూర్చి పరామర్శించారు

ఇథియోపియా రాజు సందేశం

డా॥ ప్రసాద్ త్వరగా కోలుకోవాలని కోరుతూ ఇథియోపియా రాజు హైలీ సెలాసీ రాష్ట్రపతికి సందేశం పంపారు.

డా॥ కృష్ణారావుకు తీవ్ర అస్వస్థత

మద్రాసు, జూలై 27 మద్రాసు శాసనసభ సభాపతి డా॥ యు కృష్ణారావుగారికి రెండురోజుల క్రితము వ్యాధి తిరగబెట్టి ఇవాళ ఉదయం కొంచెము ఆందోళన గలిగించింది డా॥ కృష్ణారావు రెండు నెలలనుండి జబ్బుగానే వుంటున్నారు ప్రస్తుతము స్పృహలేని స్థితిలో వున్నారు వారికి ప్రాణవాయువు చికిత్సచేసిన తరువాత మధ్యాహ్నము కొంచెము మెరుగుగా కనిపించింది

మద్రాసు గవర్నరు శ్రీ విష్ణురాం మేధీ, మంత్రులు ఇవాళ ఇంటికివెళ్లి డా॥ కృష్ణారావును చూచివచ్చారు

శృంగేరి స్వాములవారి విరాళం రు 1001

బెంగుళూరు, జూలై 27 మైసూర్ వరదబాధితుల సహాయనిధికిగాను శృంగేరి పీఠాధిపతులు జగద్గురు శ్రీమదభినవ విద్యాతీర్థ మహాస్వామిగారు రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ టి మరియప్పకు రు 1001 లు అందజేశారు

పంచాయతీ సమితిల్లో ద్వంద్వ నియామకాలు

ప్రభుత్వ వివరణకు కర్నూలు జిల్లా కలక్టరు ప్రతిపాదన

కర్నూలు, జూలై 26 కర్నూలు జిల్లాలోని కొన్ని సమితులలో విస్తరణాధికారి కింద ఒకపదవికి ఇద్దరు గుమస్తాలు నియమితులై పనిచేస్తున్నారు ఇందులో ఒకరిని తీసివేయలేదు కాని ఒకరికి మాత్రమే సమితినిధులనుంచి జీతాలు చెల్లిస్తున్నారు

జిల్లా కలక్టరు శ్రీ జి నారాయణశెట్టి అధ్యక్షతన జిల్లాపరిషత్తు కార్యాలయంలో జరిగిన జిల్లా సమన్వయసంఘ సమావేశంలో ఈ విషయం చర్చకు రాగా, దీనిని గురించి ప్రభుత్వంనుంచి వివరణకోరుతామని జిల్లాకలక్టరు పరిషత్తుకు లేఖ రాస్తారు

విస్తరణాధికారి కింద పుండవలసిన ఒక గుమస్తాపదవికి స్థానిక సంస్థల ప్రాంతీయాధికారి ఒక గుమస్తాను నియమించగా రెండవవారిని జిల్లాపరిషత్తు కమిటీ నియమించింది స్థానికసంస్థల ప్రాంతీయాధికారి నియమించిన పబ్లిక్ సర్వీసుకమిషన్‌కు చెందని గుమస్తాను పంపివేయలేదు కాని జిల్లా సంఘం ఎన్నికచేసిన గుమస్తాకు సమితి నిధులనుంచి జీతం చెల్లిస్తున్నారు.

పంచాయతీ సమితులకు ట్రాన్స్ఫర్ చేసిన వివిధశాఖల సిబ్బందికి జీతాలు చెల్లించడానికి వీలుగా ఆయాశాఖాధికారులు నిధులు విడుదలచేయడంలేదని ఈ సమావేశంలో కొందరు బి డి వోలు ఫిర్యాదుచేశారు.

సమావేశం ప్రారంభంలో జిల్లా కలక్టరు ప్రసంగిస్తూ ఇలాంటి సమావేశాల వల్ల అధికారులు పరిపాలనా సంబంధమైన సమస్యలను, పరిస్థితులను తెలుసుకొనడానికి, అవసరమైన పరిష్కార మార్గాన్ని కనుగొనడానికి వీలు కలుగుతుందన్నారు

స్వల్పమొత్తాల పొదుపు ఉద్యమం పట్ల జిల్లాఆఫీసర్లూ, బి డి వోలు శ్రద్ధచూపడంలేదని, ఇంగులో వ్యక్తిగతమైన శ్రద్ధచూపాలని కోరారు బహుగుతి కాండులు, ఒక రూపాయిపథకం వగైరాలపట్ల శ్రద్ధచూపమని తాసిల్దార్లకు, బి డి వోలను, జిల్లాకలక్టర్లను కూడా కోరారు.

లేఖలు

వీడవఫారం కోర్సులు

అయ్యా! వీడవఫారంలో బాచురల్ సైన్సువందును మరియు ఫిజికల్ సైన్సువందును భాయిస్ ఇచ్చుటలేదు ఇందు మూలమున చాలమంది విద్యార్థులు తిప్పచున్నారు. వీడవఫారం విద్యార్థులు బాటనీ, జూలజీ, హ్యూమన్ ఫిజియాలజీ బాచురల్ సైన్సువందు చదువుచున్నారు మరియు ఫిజికల్ సైన్సువందు ఫిజిక్స్, కెమిస్ట్రీ చదువుచున్నారు. పి యు సి వారికి బాటనీ జూలజీ వుండును కానీ ఫిజియాలజీ ఉండదు పి యు సి వారికి బాటనీ ప్రశ్నపత్రము, జూలజీ ప్రశ్నపత్రము ఆలాగునే ఫిజికల్ సైన్సువందు ఫిజిక్స్ కెమిస్ట్రీ ప్రశ్నపత్రములను వేరువేరుగా ఇచ్చుచూ ప్రతియొక్క ప్రశ్నపత్రమందు 9 ప్రశ్నలు ఇచ్చి 5 ప్రశ్నలకు మాత్రమే జవాబు వ్రాయమనుచున్నారు పి యు సి వారు కళాశాలయందు చదువుచున్నారని అభిమానముచేత కాబోలు వారికి భాయిస్ ఇస్తున్నారు. వీడవఫారం విద్యార్థులపై అభిమానము లేకపోవుటచేత నేమో పక్షపాతము చూపిస్తున్నారు

వీడవఫారం విద్యార్థులకు బాచురల్ సైన్సువందు బాటనీ, జూలజీ,హ్యూమన్ ఫీయాలజీ ఈ మూడు పార్టులను కలిపి ఒకే పేపరువందు 10 ప్రశ్నలిచ్చి 2½ గంటలలో వ్రాయమంటున్నారు ఇచ్చిన 10 ప్రశ్నలు కూడ చాల పెద్దవి ఇందుమూలమున విద్యార్థులు ప్రశ్నలన్నింటికి పకాలములో జవాబులు వ్రాయలేకపోవుచున్నారు భాయిస్ లేకపోవుటచేత విద్యార్థులకు పేపరు చాలకష్టముగా ఉన్నది

వీడవఫారం విద్యార్థులకు బాటనీ, జూలజీ, ఫిజియాలజీ వేరు వేరుగా ఈ మూడు ప్రశ్నపత్రములను ఇవ్వకపోయినప్పటికిని ఈ మూడు పార్టులను ఒకే పార్టువందు ఇచ్చుచూ ఎ-గ్రూపు బాటనీలో 6 ప్రశ్నలిచ్చి 4 ప్రశ్నలకు సమాధానం వ్రాయడం బి గ్రూపు జూలజీలో 6 ప్రశ్నలిచ్చి 3 ప్రశ్నలకు సమాధాన వ్రాయడం, సి గ్రూపు నందు హ్యూమన్ ఫీజియాలజీలో 6 ప్రశ్నలిచ్చి 3 ప్రశ్నలకు సమాధానం వ్రాయమనుచు ఇస్తారని ఆశిస్తున్నాం అదే విధముగా ఫీజిక్స్‌వందు కూడ ఎ గ్రూపువందు 8 ప్రశ్నలిచ్చి 5 ప్రశ్నలకు సమాధానం వ్రాయడం, బి గ్రూపు కెమిస్ట్రీవందు 8 ప్రశ్నలిచ్చి 5 ప్రశ్నలకు సమాధానం వ్రాయమనుచున్నారు ఇదే విధముగా వీడవఫారం విద్యార్థులకు కూడ పైన్సు పరీక్షా పత్రాలు యిస్తారని ఆశించుచున్నాను వీడవఫారంవారికి సైన్సువందు మహా కష్టముగా నున్నది. పి యు సి వారి కన్నా పార్టుకు చాల ఎక్కువగా నున్నది కాబట్టి వీడవఫారం విద్యార్థులకు హిపరీక్షవందు బలే సైన్సుకు కూడ భాయిస్సు ఇవ్వవలెనని కోరుచున్నాను

ఇక తెలుగును తీసికొని వెళ్ళి బాచిలర్ ఆఫ్ లాంగ్వేజ్ సబ్జక్టు గ్రూపువందు కలిపి వారు ఆ గ్రూపువందు ఏ సబ్జక్టులో తప్పినను ప్యాసయిన తెలుగు మరల చదువవలసి వచ్చుచున్నది. కనక వారిని ఇలా కలుపుట చాల అన్యాయముగా నున్నది ప్రభుత్వమువారు రెండు సంవత్సరములముండి తెలుగును గ్రూపు నుండి తీసివేయుచున్నామనుచున్నారు కానీ ఇప్పటివరకు అమలు పర్చలేదు దయచేసి తెలుగును మూడవ గ్రూపు హిందీలో, లేక జాలుగవ గ్రూపుగా సైన్సా చేయవలెనని ఆశించుచున్నాను

యస్ యమ్ సుభాని (గుంటూరు)

* * *

తెలుగుపండితుల కొరత

అయ్యా, తెలుగుపండితుల కొరతను అన్ని జిల్లా పరిషత్తులు గూర్చించిన వార్తలు విదితమే ఈకొరతలకు ప్రధాన కారణములు, విశ్వవిద్యాలయమువారు ప్రయివేటుగా విద్యాసా పరీక్షలకు వెళ్లుటకు నిషేధించుట, నిర్బంధముగా పాలసు సంవత్సరములు విశ్వవిద్యాలయములో చదువవలయుటవలన, చదివిన మన సెకండరీగ్రేడు పుపాధ్యాయులదరో సమానముగా గుర్తింపకుండుట, మొదటి, రెండవగ్రేడ్ పండితులకనీసపు విద్యార్హతలు ఇదమిద్ధమని నిర్ణయించకుండుట, మరిన్ని పండితుల క్రొయింపింగు పాఠశాలల కొరతికూడా గమనించదగినది

ఈపండితులకొరత తీరుటకు కింది సూచనలను పాటించగోరిక ముఖ్యముగా రెండవగ్రేడు పండితులకు ఒకటేమండి మూడవ ఫారమువరకు చెప్పుటకు కనీస విద్యార్హతలు నిర్ణయించి ప్రత్యేకమైన పండితుల ట్రైయినింగు విద్యాలయం చేయడము, లేదా, విశారద (తెలుగు) ఆంధ్ర సారస్వత పరిషత్తు, హైదరాబాదు నిర్వహించిన పరీక్షలు ప్యాసు అయినవారిని గ్రేడు 2 పండితులుగా గమనించడము

ఇటీవల ఆంధ్రా గవర్నమెంటువారు విశారద(తెలుగు)పరీక్షనుఒక భాగముగా గుర్తించుచూ 1957 సం॥ ము మధ్య గ్రేడు 2 పండితులుగా,వున్న వారి విభజనబద్ధము చేసివున్నారు అదే సమయానికి 1957 సం॥ వారిని, ఆ తరువాతి వారిని గుర్తించక విభేదము చూపడము కోచనీయము. అదే పుతీరువుగా 1957 సం॥ వారిని, ఆ తరువాతి వారికిన్ని అన్వయించవలసు ఆంధ్ర గవర్నమెంటువారు ఆమోదించిన పండితుల కొరత తీరగలదు.

ఈ విశారద (తెలుగు) పరీక్షను ఉస్మానియా విశ్వవిద్యాలయమువారు ప్రాచ్యభాషలలో ఒక పరీక్షగా 1957 సం వత్సరంలో గుర్తించుట గమనార్హము

ఈ సూచనలను ఆంధ్రగవర్నమెంటువారు ఇదివరకే ఒక భాగముగాగుర్తించారు. గాన పూర్తిగా అన్వయించిన విశారద, విద్యార్థుల జిల్లా పరిషత్తుల పండితుల కొరత తీరగలదని మనవిచేయుచున్నాము.

(సమితి) బి. కె రావు.

* * *

సంస్కృత ప్రవేశ పరీక్షలు

అయ్యా, ప్రభుత్వమువారు గడచిన విప్రియల్ 25, 26 తేదీలలో జరిపిన సంస్కృత ప్రవేశ పరీక్ష ఫలితములు ఇంతవరకు ప్రకటింపబడలేదు ఈ పరీక్షలలో ఉత్తీర్ణులైనవారు సంస్కృత కళాశాలలో ప్రవేశించి పాఠ్యత్రయ విద్యా ప్రవీణతగాని, శాస్త్రప్రవీణతగాని చదువవలసియుండుట సంస్కృత కళాశాలలు జూన్ మాసములోనే తెరచి క్రొత్త విద్యార్థులను కోర్చుకొనియున్నారు. పై పరీక్షార్థులు కళాశాలలో చేరుటయు, వారి హాజరును వారు పూర్తిచేసికొనుటయు నెట్లు జరుగుతుంది? దైవమానవులుక వెనకటి పంతత్సరములలోగూడవలెనే ఫలితముల ప్రకటనలో జాల ఆలస్యము జరిగినందువలన కళాశాలలో విద్యార్థుల హాజరు తక్కువైనందున ఆంధ్రవిశ్వవిద్యాలయమువారు పైవిద్యార్థుల ప్రిలిమినరీ పరీక్షా ఫలితములను ప్రకటింపకుండ రెండుసందర్భాలు అపరాధము ఫీజు చెల్లించితేగాని ఫలితములను ప్రకటింపమని తంటాలుపెట్టినారు కళాశాల హాజరు తక్కువగుటకు కారణము ప్రభుత్వ పరీక్షా ఫలితములు సకాలమునకు ప్రకటింపకపోవుటయే కనుక యీ తప్పు జాప్యము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారిదను విషయము నిర్వివాదము (ఇటువంటి అనేక చర్యలవలన ప్రభుత్వమువారు తమ ప్రకటనలలోగల సంస్కృత శాబ్దిమానమును చేతిలలో జాపుటలేదని స్పష్టము) కనుక ఇప్పటికైన వెంటనే పైపరీక్షల ఫలితములు ప్రకటింపగలరని ఆశించుచున్నాము

పి సుబ్రహ్మణ్యశాస్త్రి, (భాపట్ల)

* * *

గుంతకల్లు-అదోనిరోడ్డు

అయ్యా! అనంతపురం జిల్లాకు చెందిన గుంతకల్లు, కర్నూలు జిల్లాకు చెందిన అదోని, ఈ రెండు పట్టణాలు వాణిజ్య రంగంలో నేడు ఎంతో ప్రగతిని సాధించాయి: కానీ ఈ రెండు పట్టణాల మధ్య రవాణా సౌకర్యం సరిగాలేదు! దాదాపు నలభైదు మైళ్ళు విడివిగల ఈ రోడ్డునిండా చాలతోట్ల గతులను ఏర్పడటమేగాక కొన్నిచోట్ల వాడిపైన రాళ్లుతేలి బస్సులు, లారీల

రాష్ట్రప్రభుత్వ సిబ్బందికి కొత్తవేతనాలు అమలు

ఆర్థికమంత్రి వివరణ · బకాయిలుంటే చెల్లించడానికి ఉత్తర్వు చేస్తామని హామీ

(ఆం. పత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 27 వేతన సంఘంవారి సిఫార్సుల ప్రకారం చేసి మార్చబడిన నూతన వేతనాలు 2,76,758 మంది ఉద్యోగులకు అమలు జరిగినట్లు ఇంకా 820 మంది మాత్రము మిగిలి వున్నారని ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు శాసనసభలో శ్రీ కె. రామిరెడ్డి (కాంగ్రెస్)కి చెప్పారు. ఇందులోకూడా ఏదో కారణములవలన అనేకమందికి నూతన వేతనాలు నిరాకరించబడినవన్నారు.

అనుబంధ ప్రశ్నలకు సమాధానము ఇస్తూ ఏ ఉద్యోగికి వారి వలసిన బకాయిలుంటే వానిని వెంటనే చెల్లించుటకు ఉత్తర్వు చేస్తానని కూడా ఆయన హామీ ఇచ్చారు.

ఆంధ్రనుంచి మద్రాసు రాష్ట్రానికు అంతఃప్రాంతము మారినప్పటికిముగా బదిలీకాబడిన సిబ్బందికి బకాయిలు చెల్లించవలసేదని శ్రీ పి. గోపాలరెడ్డి తెలియజేయగా మంత్రి ఈ హామీ ఇచ్చారు.

శ్రీ దామోదర రెడ్డిపై ఆరోపణల విచారణ

సింగరేణి కొన్నుగనుల డైరెక్టరు శ్రీ దామోదర రెడ్డిపై వచ్చిన ఆరోపణలను గూర్చి ప్రస్తుతము మద్రాసు ప్రభుత్వ మాజీ ప్రధానకార్యదర్శి శ్రీ టి. యస్. రఘవన్ విచారణ చేస్తున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య శ్రీ కొత్తపల్లి రెడ్డి (కాంగ్రెస్)కి చెప్పారు. ఇందులోకూడా ఏదో కారణములవలన అనేకమందికి నూతన వేతనాలు నిరాకరించబడినవన్నారు.

అనుబంధ ప్రశ్నలకు సమాధానము ఇస్తూ ఏ ఉద్యోగికి వారి వలసిన బకాయిలుంటే వానిని వెంటనే చెల్లించుటకు ఉత్తర్వు చేస్తానని కూడా ఆయన హామీ ఇచ్చారు.

అంధ్రనుంచి మద్రాసు రాష్ట్రానికు అంతఃప్రాంతము మారినప్పటికిముగా బదిలీకాబడిన సిబ్బందికి బకాయిలు చెల్లించవలసేదని శ్రీ పి. గోపాలరెడ్డి తెలియజేయగా మంత్రి ఈ హామీ ఇచ్చారు.

సింహళ బ్యాంకు జాతీయం

ఆర్థికమంత్రి వెలడి

కొలంబో, జూలై 27: బ్యాంక్ ఆఫ్ సిలన్‌ను జాతీయం చేయాలని దేశంలోవున్న విదేశీ బ్యాంకులలో సింహళీయుల శాఖాలు పరిమితం చేయాలని శీలంక ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆర్థికమంత్రి శ్రీ పెలిక్స్ డియాస్ బండారునాయకే నేడు ప్రతిధులసభలో వెల్లడించారు.

సింహళీయుల చేతుల్లోవున్న బ్యాంకులలోకల్లా ఈ బ్యాంక్ ఆఫ్ సిలన్ చాలాపెద్దది.

ఎన్నికలలో సోషలిస్టులపోటీ

శాసనసభలో 50 స్థానాలకు లోక్‌సభలో 7 స్థానాలకు

హైదరాబాద్, జూలై 26: ఆంధ్రప్రదేశ్ శాసనసభలోని 81 స్థానాలకు పోటీచేయాలని పోలిసుపార్టీ నిశ్చయించింది. నిన్నటితో ముగిసిన రాష్ట్ర సంఘ సమావేశములో నిర్ణయము జరిగింది.

సర్వత్రివ్ వుద్యమమును ఉధృతము చేయాలని పంచవర్షరమునకు 14 వేల మంది సభ్యులను చేర్చుటకూడా పార్టీ నిశ్చయించింది. పార్టీ ఎన్నికలప్రచారమునకు డాక్టరు లోహియా రాష్ట్రములోను 11 జిల్లాల్లో పర్యటిస్తారు.

శాసనసభికార్యక్రమం

ఈ సమావేశంలో 17 బిల్లులపై చర్చ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 27 ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆగస్టు 5 వ తేదీ అవధికార కార్యక్రమమును పరిశీలిస్తుందని సభాపతి శ్రీ కాళేశ్వరరావు నేడు ప్రకటించారు.

కార్యక్రమ సలహాసంఘం నిర్ణయించిన ప్రకారము గవర్నరు ప్రసంగముపై జూలై 29 వరకు చర్చజరగనున్నది. జూలై 31 నుండి ఆగస్టు 12 వరకు సభావారు దాదాపు 17 ప్రభుత్వ బిల్లులను చర్చిస్తారు. ఆగస్టు 5 వ అనుబంధ పద్దులు ప్రతిపాదించబడి దానిపై 8 వ తేదీన ఓటింగ్ జరుగుతుంది. గనిస్వీకరణ బిల్లు 9 వ తేదీన వస్తుంది.

సభవారు ప్రతిరోజూ ఉదయం 8-30 గంటలకు సమావేశమవుతారు. ఆగస్టు 7వ తేదీన మధ్యాహ్నం 8-30 గంటలకు సమావేశమవుతుంది.

శాసనసభ ముందుకువచ్చే బిల్లులలో హైదరాబాదు కౌలుదారీ వ్యవసాయ భూముల చట్టముక్రింద జరిగిన లావాదేవీలు, జరిగిన లావాదేవీలను ఖరారు చేస్తూ జారీ అయిన ఆర్డినెన్స్ స్థానే బిల్లు, పాఠారణ విక్రయం పన్ను చట్టము కు సవరణబిల్లు, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ విశ్వవిద్యాలయం బిల్లు, హైదరాబాదు మునిసిపలు కార్పొరేషన్ చట్టము సవరణబిల్లు, మురికివాడల అభివృద్ధి (భూమి స్వాధీనము) బిల్లు మొదలయినవి వున్నాయి.

శాసనసభ నిబంధనల సమీక్షించి ప్రతి పదిరోజులకు రెండు అవధికార దినాలు వుండాలనీ, ఈసారి సమావేశము 15 రోజులపాటు వుంటున్నందున కనీసము రెండు రోజులు కేటాయించాలని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య సభాపతికి సూచించారు.

ఆ విషయాన్ని పరిశీలించి సాధ్యమైతే ఏదైనా ఒక మధ్యాహ్నం అవధికార కార్యక్రమం కోసము సమావేశమును ఏర్పాటు చేస్తామని సభాపతి చెప్పారు.

కృష్ణా పరీవాహపల్లె 50 గ్రామాల 10 వేల కుటుంబాలకు దెబ్బ

—అనధికార్ల అంచనా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, జూలై 27 కృష్ణానది వరద నీటిమట్టం గత 24 గంటలలోను త్వరితంగా తగ్గిపోతున్నది. నేటి ఉదయం నీటిమట్టం 16 అడుగులు. రేపు సాయంకాలానికి మరొక అడుగు తగ్గగలదని, మూడు రోజులలో వరదనీరు పూర్తిగా పోగలదనిఇంజనీరు శ్రీ సుబ్బారావు సూచించారు.

అవధికారుల అంచనా ప్రకారం కృష్ణానది వరదలవల్ల దివి, నందిగామ, విజయవాడ తాలూకాలకు చెందిన సమీప సంభవిలోచిందనని, 50 గ్రామాలలో 10,000 కుటుంబాలు దెబ్బతిన్నాయని, 2 000 పాకలు పడిపోయాయనీ తెలుస్తున్నది.

వరదలు తగ్గుముఖం పట్టినప్పటికి మరొక వారంరోజులవరకు వరద ప్రాంతాలవారు తమ గృహాలకు వెళ్లడానికి వీలుపడదు కనక, మరొక వారం రోజులవరకు సహాయక శిబిరాలను నిర్వహించవలసి వుంటుందని అధికారులు భావిస్తున్నారు.

తుంగభద్ర, పాలేరు, మునేరు వరదల వరద నీటిమట్టంకూడా త్వరితంగా తగ్గిపోతున్నదని ఇక్కడికి చేరిన వార్తలను బట్టి తెలుస్తున్నది.

ఇబ్రహీంపట్నం—మూలపాడుమధ్య వరదనీరు రోడ్డుమీద ప్రవహిస్తున్నందున మరి మూడు రోజులవరకు విజయవాడ-హైదరాబాదు బస్సుల పరాపర రాకపోకలకు వీలుపడదు. ప్రస్తుతానికి రెండు బస్సులను మాత్రం గుంటూరు, నాగార్జునసాగర్ మీదుగా పడుపుతున్నారు. మూలపాడు - హైదరాబాదు బస్సు సర్వీసును రవాణా కార్పొరేషనువారు ఏర్పాటుచేశారు. ప్రయాణికులు ఇబ్రహీంపట్నంనుండి గుంటూరు, లాంచీలలో సొంత ఖర్చు మీద మూలపాడువల్లి అక్కడినుంచి బస్సులమీద వెళ్ళవచ్చు.

అకిరిపల్లి-నూజివీడు మధ్య వున్న కాల్వ పొంగినందున, బస్సులు దానిని దాటి వెళ్ళడానికి రాలుగు గంటలుపడుతున్నది.

విజయవాడలో వరదపీడితుల సహాయార్థం శాసనమండలి ఉపాధ్యక్షులు శ్రీ జి. ఎస్. రాజు తొమ్మిది బస్తాల బియ్యం ఇచ్చారు. శిఖ్ఖు సంఘంవారు 216 రూ ఇచ్చి, వరదపీడితులశిబిరంలో ఒకదానిని వారంరోజులు నడపడానికి వాగ్దానం చేశారు.

దివిసీమలో సహాయం

బందరు, జూలై 26 కృష్ణాజిల్లాలోని వరదబాధితుల సహాయార్థం, జిల్లా వరదనివారణ సంఘం ఏర్పాటయింది. జిల్లా కలెక్టర్ డాక్టరు వేపా (అధ్యక్షులు) కీయంతులు రాజా యార్లగడ్డ శివరామప్రసాద్ (ఉపాధ్యక్షులు) జి. యస్. రాజు, మరుపిళ్లి చిట్టి, కొకాని వెంకటరత్నం, వెల్లంకి విశ్వేశ్వరరావు, అడుసుమిల్లి సూర్యనారాయణ, పక్కపట్ల బాబూరావు, వేమూరి నారాయణమూర్తి, తూర్పు గంటి బాలవీరరాఘవయ్య, డాక్టరు అచ్చమాంబ, మండలి వెంకట కృష్ణారావు, బందరు, విజయవాడ, నూజివీడు రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్లు, బందరు సేటు బ్యాంకు ఎజంటు కోశాధికారిగా ఈ సంఘం ఏర్పాటైనది.

దివిసీమ వరదపీడితుని పరిశీలించేందుకు జిల్లా కలెక్టరు డాక్టరు వేపా, పార్లమెంటు సభ్యులు శ్రీ మండలి వెంకటకృష్ణారావు, చల్లపల్లి రాజా శివరామప్రసాద్, ప్రజారోగ్యశాఖ పర్యవేక్షకుడు డైరెక్టరు మహమ్మద్ హుసేనుద్దీన్ ఖాన్, వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టరు వెంకట్రామన్, జిల్లా హెల్త్ ఆఫీసర్ చల్లపల్లి బి. డి. వో, అవనిగడ్డ తహశీల్దారు అనేక లంక గ్రామాలు చూచారు. ఇంతవరకు 2500 మందిని సురక్షితప్రాంతాలకు చేర్చినట్లు అధికారులు నెల్లడించారు. 1500మంది వరద బాధితులకు రోజుకు 22 బస్తాల బియ్యం ఖర్చు చేస్తున్నారు. కృష్ణాజిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ శివరామప్రసాద్ ఎంతగానో 42 బస్తాలు బియ్యం వరద బాధితుల సహాయార్థం యిచ్చారు. ఇవిగాక దివిసీమ ప్రాంతిమువారికి బియ్యం రూపాయలు కూడా వాగ్దానం చేశారు. దివిసీమ గ్రామ మిల్లర్లు అయిదు బస్తాల బియ్యం ఇచ్చారు.

పర్యటనానంతరం ఈ అధికారులు పులిగడ్డ బంగళాలో ప్రజాప్రతినిధులతో చర్చించారు. తిండి, పశువుగ్రాసం, వైద్య సదుపాయాలు సమకూర్చవలసి ప్రజలు, రాయకులను అధికారులను కోరారు.

పెదకూదరవల్లి కట్టకుపడ్డ గండిపడ్డ 200 మంది 4 వేల బస్తాలు సిమెంటుతో కాపుదల కొస్తున్నారు. ఇంతకుముందు 9 వేల బస్తాలతో శాశ్వతికంగా పడి కట్టను బలపరిచారు.

కేంద్రప్రభుత్వ ఉద్యోగుల సమ్మె

రాష్ట్రప్రభుత్వానికి లక్ష 38 వేలు ఖర్చు

హైదరాబాద్, జూలై 26 నిరుడు జూలైలో జరిగిన కేంద్ర ప్రభుత్వఉద్యోగుల సమ్మెను ఎదుర్కొనుటకు రాష్ట్రప్రభుత్వానికు 1 లక్ష 38 వేలు ఖర్చు అయినట్లు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య నేడు శాసనపరిషత్‌కు తెలియజేశారు.

రాష్ట్రపోలీసు చేసినపనికి ప్రశంసా సూచకముగా భారత ప్రభుత్వమువారు రాష్ట్రపోలీసు సంక్షేమనిధికి జమకట్టే నిమిత్తము ఈ ప్రభుత్వానికి శాశ్వతికముగా రెండులక్షల పదివేల రూపాయలు గ్రాంటు కామంజూరుచేసివున్నారనికూడా ముఖ్యమంత్రి చెప్పారు.

శ్రీ కొండా లక్ష్మణ బాపూజీ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 26: రాష్ట్ర కుటీర పరిశ్రమలు ఎక్సయిజు శాఖా మంత్రి శ్రీ కొండా లక్ష్మణ బాపూజీ జూలై 28 వ విమానంలో న్యూఢిల్లీ బయల్దేరి కేంద్ర మంత్రులను, ప్రణాళికా సంఘ సభ్యులను కలుసుకొని పారిశ్రామిక విషయాలపై వారితో చర్చలు జరుపుతారు. జూలై 31 వ రాజధానికి తిరిగి వస్తారు.

కత్తిపాలు అమ్మినందుకుశిక్ష

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 27: కత్తిపాలు అమ్మినందుకు గానుమునిసిపలు మాజీ ప్రెసిడెంటు 11 నుండి హోటలు యజమానులకు, వీధులోని వారికి రు 20 నుండి రు 75 వరకు జుల్మానా విధించారు.

కాంగ్రెస్ పార్లమెంటు సమావేశం

కటుంగా సభ్యుల గైర్‌హాజర్: అధ్యక్షుడుకసవుబూ హెచ్చరిక

లోవానియం ప్రాంతానికి అరమైలు దూరంలో ఎక్కడా కనిపించరాదని కాంగ్రెస్ సేనలకు ఆజ్ఞ

లియోపాల్డ్‌విల్లే జూలై 28 కాంగో పార్లమెంటు సమావేశానికి రానిది ఒక్క కటంగా ప్రతినిధులు మాత్రమేనని, ఈ వైఖరిని మార్చుకొనకపోతే వారిని నిరసించవలసివుంటుందని అధ్యక్షుడు కసవుబూ నిన్న అన్నారు.

త్రికసవుబూ పార్లమెంటు ఉభయ సభల సమక్షి సమావేశంలో చేసిన ఉపన్యాసాన్ని రేడియోలో ప్రసారం చేశారు. సమావేశం జరుగుతున్నలాబానియం రాయలకు కూడా ఇతిరులను ఎవ్వరినీ పోనివ్వటంలేదు.

త్రికసవుబూ ప్రధానిగా నిశ్చయించిన శ్రీ జోసెఫ్ ఇలియో నిన్న అపదినుంచి తిప్పుకొన్నట్లు తెలిసింది. పార్లమెంటు అయనకు వ్యతిరేకంగా వోటు చేయటమో, లేక అయనంటిట అయనే రాజీనామా ఇవ్వటమో జరిగినట్లున్నదని కాంగో వర్గాలవారు అన్నారు. త్వరలో కొత్తప్రభుత్వం ఏర్పడుతుందని అనుకొంటున్నారు.

త్రికసవుబూ తమ ఉపన్యాసంలో, కొత్తప్రభుత్వం వెంటనే ఏర్పడి, విడివిడిగా రెండుసభల

కువైట్‌లో బ్రిటిష్ సేనచర్యలు

తీవ్రచర్యవసానాలు సంభవమని భద్రతామండలికి ఇరాక్ ఫిర్యాదు

ఐక్యరాజ్యసమితి, జూలై 27

తమ సార్వభౌమత్వాన్ని బ్రిటన్ ఉల్లంఘించిందనీ, ఇటువంటి చర్యలు తీవ్రపర్యవసానాలకు దారితీస్తాయనీ ఇరాక్ రాత్రి భద్రతామండలిని హెచ్చరించింది.

సమితిలో ఇరాక్ ప్రధాన ప్రతినిధి డాక్టర్ అద్నాన్ పచాచి భద్రతా మండలి అధ్యక్షునికి వ్రాసిన ఒక లేఖలో అట్లా పేర్కొన్నారు. బ్రిటిష్ సేనలు గురుక్రమణ తత్యమైన, రెచ్చగొట్టే చర్య జరిపాయి అరిత్యా అని ఇరాక్ ప్రభుత్వం అభిప్రాయపడ్డదనీ, అంతర్జాతీయ న్యాయ సిద్ధాంతాలనూ ఉల్లంఘించాయి

బ్రిటిష్ రాయల్ ఇంజనీర్ల దళానికి చెందిన ఒక పాయుధ గస్తీ శకటంలో ముగ్గురు బ్రిటిష్ సైనికులు పాశ్చాత్య వద్ద ఇరాక్ భూభాగంలోకి వచ్చారు సైనిక సంబంధమైన పనిమీదనే వారిని కువైట్ నుంచి పంపినట్లు కనిపిస్తుంది ఆ సైనికులను ఆశకటంతో పహారాదారు పంపటమైంది అక్కడ అధికారులు స్థానికదర్యాప్తులు జరుపుతున్నారు

ఆ ప్రాంతంలో ఉద్రేకాలు రెచ్చగొట్టి, శాంతికి భంగం కలిగించేందుకే ఇటువంటి చర్యలు ఉపకరిస్తాయి కనుక వీటిని నిరమించవలసిందిగా మేము బ్రిటిష్ ప్రభుత్వాన్ని కోరాము.

ఇటువంటి చర్యలు తీవ్ర పర్యవసానాలకు దారితీస్తాయనీ, అప్పుడు అందుకు బ్రిటిష్ ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వస్తుందనీ ఇరాక్ స్పష్టం చేస్తోంది ఈ సంగతిని భద్రతామండలి దృష్టికి తెచ్చేందుకే ఈ లేఖ వ్రాస్తున్నాము

మీరు కొనదలచినది

వజ్రముల
కమ్మలైనా - లేక
వజ్రముల
గాజులైనా లేక
వజ్రముల
హారమైనా లేక

వజ్రములు
మాత్రమే అయినా
మా వద్ద కొనండి
VEECUMSEES
మద్రాసు-1
ఫోన్ 2072

కోటీశ్వరుడైన వేంకటేశ్వరుడు

హైదరాబాద్, జూలై 26.- భారతదేశంలోకల్లా భాగ్యవంతుడైన తిరుపతి వేంకటేశ్వరస్వామి వారి వార్షికాదాయం దాదాపు ఒక కోటి ఇరవై ఐదు లక్షల రూపాయలు గతిమాసం ధనరూపమైన విరాళాలు కాక, 6 వేల తులాల బంగారాన్ని భక్తులు స్వామి కర్పించారు

తిరుపతి తిరుమల దేవస్థాన అధ్యక్షుడు శ్రీ అప్పారావు తిరుపతి కొండపై ఒక మైలు చతురంలో యాత్రికుల నిమిత్తం ఒక ఉద్యానవనాన్ని ఏర్పాటు చేయాలని నిశ్చయించారనీ, ఈ పనంలో ఉన్నవారికి దేవాలయంలో జరిగే సమస్త వేద కార్యక్రమమూ లౌడ్ స్పీకర్ల ద్వారా వినిపిస్తుందనీ జల్లడించారు

'విశ్వవిద్యాలయము ఆస్పత్రిలాంటిది'

స్వపరిపాలనాధికారాన్ని గౌరవించాలని శ్రీ గోవిందరాజులునాయుడు విజ్ఞప్తి

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాద్, జూలై 27

విశ్వవిద్యాలయాల స్వపరిపాలనాధికారాన్ని మన్నించవలసినదిగా తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్ గోవిందరాజులునాయుడు గట్టిగా కోరారు.

గవర్నరు ప్రసంగంపై నేడు శాసన పరిషత్తులో జరిగిన చర్చలో పాల్గొంటూ శ్రీ గోవిందరాజులు నాయుడు యింకా యీ విధంగా చెప్పారు. "విశ్వవిద్యాలయాన్ని ఒక ఆస్పత్రితోనూ దీని మనము పరిగణించాలి శాస్త్రికి ఫలానామందు వాడమని మీరు వైద్యునికి చెప్పరు అదేవిధంగా విద్యార్థులకు ఎటువంటి పాఠ్యప్రణాళిక నిర్ణయించేదీ విద్యా పేత్తికు చెప్పకూడదు

విశ్వవిద్యాలయాలు, చట్టం ప్రకారం శాసనసభలచే నెలకొల్పబడిన సంస్థలు కనుక వీటిని స్వపరిపాలనాధికారాన్ని ప్రతిఒక్కరూ గౌరవించవలసి ఉంటుంది ఇతరులు జోక్యం చేసుకోవటం యిష్టంలేక పోవటంవల్లనూ, ఎవరితోను సంబంధం లేకుండా అంతరితంలో జీవించిపోవటం వల్లనూ విశ్వవిద్యాలయాలు స్వపరిపాలనాధికారాన్ని కోరలేగ కేవలం విద్యావిషయాలకు పరిమితమై ఉండగోరటం వల్లనే విశ్వవిద్యాలయాలు స్వపరిపాలనాధికారాన్ని కోరకున్నాయి

ప్రజాస్వామ్యంలోను, విశ్వవిద్యాలయాల స్వపరిపాలనలోను ఒత్తిళ్ళు ఉన్నట్లు చెప్పుకోవటం మాత్రం చేత ప్రయోజనంలేదు సముదాత్తమైన వాటి సిద్ధాంతాలను ఆత్మశుద్ధిగా పాటించాలి మనము చెప్పేదానికి చేసేదానికి చాలా తేడా ఉంది"

విద్యార్థులను రాజకీయాలకు దూరంగా ఉంచటం ముఖ్యం

విద్యార్థులను రాజకీయాలకు దూరంగా ఉంచటానికి గట్టి చర్యలు తీసుకోవాలన్న సూచనను శ్రీ గోవిందరాజుల నాయుడు బలపరచారు మరో ఏడాదిలో ఎన్నికలు వస్తున్నందువల్ల యీ పని తీవ్రతరం జరగాలని ఆయన చెప్పారు

నిర్బంధ ప్రాథమిక విద్యా పథకం పట్ల హర్షం ప్రకటిస్తూ, తెగించి ఏదో ఒక చర్య తీసుకుంటేతప్ప, మూడవ ప్రణాళిక ఆఖరుకు 6 11 మధ్య వయస్కులైన పిల్లందరినీ యీ కార్యక్రమంక్రిందకు తీసుకురావటం సందేహమన్నారు.

గోపాలకృష్ణగోఖలే కాలం నుంచి నాయకులు నిర్బంధ ప్రాథమిక విద్యను గురించి మాట్లాడుతూనే ఉన్నారనీ పది సంవత్సరాలక్రిందట తాను మద్రాసులో ఉన్నప్పుడు యీ విషయమై ఒక పథకాన్ని సమర్పించవలసినదిగా ఒక మంత్రి తనను కోరి ఉన్నారనీ, ఏటా రు 20 కోట్లు ఖర్చు కాగల ఒక సమగ్ర పథకాన్ని తాను సమర్పించి ఉన్నానని తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు వల్లడించారు గురుదృష్టవశాత్తు యిప్పుడు మూడవ ప్రణాళికలో విద్యకు రు 25 కోట్లు మాత్రమే కేటాయించటం పరిగిందన్నారు. ఈ పథకం జయప్రదం కావాలంటే ధైర్యంగా ముందడుగు వేయాలని ఆయన హెచ్చరించారు

హరిజనులకు తిరిగిర నిమ్నజాతులకు విద్యార్థి చేతివాలను మంజూరు చేయటాన్ని సమర్థిస్తూ యీ వర్గాలవారి పిల్లలు మామూలు స్థాయికి రాగలిగేటట్లు వారికి ప్రైవేటు విద్యాభ్యాస సహాయాన్ని ఏర్పాటు చేయాలన్నారు విద్యావంతుల నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు జూనియర్ పాంతరిక శిక్షణ కేంద్రాలను యింకా విరివిగా నెలకొల్పాలని శ్రీ గోవిందరాజులునాయుడు సూచించారు

అమెరికా సైనికబలం పెంపుకు 'బెర్లిన్' ఒకసాకు

సోవియట్ వార్తాసంస్థ విమర్శ కెనెడీ ప్రసంగానికి పాశ్చాత్యుల హర్షమోదం

మాస్కో, జూలై 26 ఆయుధ నిర్మాణ పోటీని సమర్థించుకోవడానికి అమెరికా అధ్యక్షుడు కెనెడీ "బెర్లిన్‌కు పోదాం రండి" ప్రమాదం" అంటూ ఒక ఆందోళన లేవదీశారని సోవియట్ వార్తాసంస్థ టాస్ నేడు ఆరోపించింది

పశ్చిమ జర్మనీ ఛాన్సెలరు శ్రీ అడెనౌర్ అమెరికా అధ్యక్షత్వాన్ని, కెనెడీ ప్రసంగాన్ని ప్రశంసించారు

ఏ విపత్కర పరిస్థితి ఎప్పుడేనా ఎదుర్కొనేందుకు తగు ప్రణాళికలు చేయవలసిందే నంటూ బ్రిటిష్ విదేశాంగ శాఖకూడా కెనెడీని ప్రశంసించింది

"సముచితమైన, దృఢమైన చర్యలు తీసుకోవటానికి ప్రసంగం" అని పారిస్‌లో అధికారవర్గాలవారు వర్ణించారు

హంగేరియన్ వార్తా సంస్థమాత్రం కెన్నెడీపై విరుచుకుపడి బాలుపు తీవ్రమయిన ఆరోపణలు చేసింది

సైబీరియా ప్రధాని అలుబకర్ తఫాహా బలేహా వ్యాఖ్యానిస్తూ కెన్నెడీ మాత్సర్యంగా గట్టి ప్రకటనచేస్తూ ఇచ్చిలకు పిలుపునిచ్చారని అన్నారు

కెనెడీ ప్రసంగ అంశాలు మాస్కో అని తిప్పనిసరిగా చేయవలసి వచ్చిన హెచ్చరికే లేవని టోకియోలో అధికారులు అన్నారు

విశాఖపట్టణంలో సైనికపాఠశాల

రక్షణ ఉపమంత్రిచే కోరుకొండభవన పరిశీలన

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్టణం, జూలై 28 ఆంధ్రప్రదేశ్‌లో సైనిక శిక్షణ పాఠశాల స్థాపన సమస్య ప్రస్తుతం కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల పరిశీలనలో వుంది. ఇందుకు గాను కేంద్రారోగ్యమంత్రి శ్రీ పి వి జి. రాజు ఇక్కడకు సమీపంలో వున్న కోరకొండ ప్రాసాదాన్ని ఇవ్వడానికి వాగ్దానం చేశారు ఈ భవనం, దాని చుట్టూ వున్న 40 ఎకరాల స్థలం, సమీపంలోని సదు బగ్గెరాలు సైనిక పాఠశాలకు అనువైనవిగా వున్నాయి

ఈ సందర్భంలోనే రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ కొత్తి రఘురామయ్య ఇక్కడకు వచ్చి, జిల్లాకలక్టరు శ్రీ బి ఆర్ కె శాస్త్రి తూర్పు కోస్తా కమాండర్ శ్రీ కపూర్‌తో కలిసి ఈ స్థలాన్ని పరిశీలించారు మంత్రి శ్రీ రఘురామయ్య రక్షణశాఖ విమానంలో నిన్న ఉదయం ఇక్కడికి వచ్చి, ఈ స్థలాన్ని పరిశీలించిన పిమ్మట గన్నవరం వెళ్ళారు

ఆంధ్రప్రదేశ్‌లో సైనిక పాఠశాల స్థాపనకు అవసరమైన భవనాలను, ఇతర సౌకర్యాలను రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చవలసి వుంటుంది

గుంటూరుజిల్లాలో పోలీసు గస్తీదళాల పాదయాత్రలు

నేరాల నివారణకు కొత్త పద్ధతి

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, జూలై 28 గుంటూరు జిల్లాలో నేరాల నివారణకు గాను మొత్తం జిల్లాను 12 సర్కిల్స్‌గా విభజించారు ఒక్కొక్క సర్కిల్ క్రింద కి జి - ఇన్‌స్పెక్టరు, ఒక హెడ్ కానిస్టేబుల్, ఇద్దరు పోలీసులతో ఒక గస్తీ దళాన్ని నియమించారు వీరు మూడు నాలుగు గ్రామాలతో వున్న ఒక సర్కిల్ ప్రాంతంలో కాలిపడినను తిరుగుతూ ప్రజలలో ప్రబోధం, శిక్షణం కలగజేశారు

ఇలా జిల్లా అంతటా పోలీసు గస్తీ దళాలు పాదయాత్రలవల్ల నేరాలు చాలవరకు నివారించగలిగామనీ, అందువల్ల సే 1956 మొదలు ప్రతివిటా జూన్ నెలలో జరిగే నేరాలతో పోల్చి చూస్తే 1961 జూన్‌లో పట్టకున్న నేరాల సంఖ్య 1961 ఫిబ్రవరి మి హాయిస్తే 1958నుండి ఇంతవరకు ఏ నెలలోనూ లేనంతి హెచ్చుగా వుందని జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ పాన్నయ్య పత్రికా విలేకరులకు వివరించారు ఇంగులో తెనాలిలో పట్టుబడ్డ పగటిదారి బస్తాల నేరం, చీలకలూరిపేటలో దొరికిన సైకిళ్ళ నేరం, గుంటూరు పండరీపురంలోని బంగారునగలు దొంగిలించిన నేరం ముఖ్యమైనవన్నారు గుంటూరు నగర మార్కెట్‌లో వారం క్రితం క్రిందట జరిగిన దొంగతనం యింకా దర్యాప్తులోనే వుందన్నారు

చీల్లచేక, తేపు అటలు పూర్తిగా ఆరికట్టబడినవని, క్లబ్బులు, వ్యభిచార గృహాల విషయాలలో ఇంకా శ్రద్ధగా పని జరగగలదని, హోటళ్లను కూడా జాగ్రత్తగా కనిపెట్టి వుంటామని శ్రీ పాన్నయ్య వివరించారు ఆగస్టుమొదటి తేదీనుంచి రాత్రిపూట దినోత్సవం జరపగలమన్నారు

నేడని కాలంలో నేరాలు మామూలుగా హెచ్చుగా జరుగుతాయని అందరు అరు బయట పడుకొని నిద్రపోతూ కనక ఇండ్లకు కన్నాలు, బందిపోటు, గొర్రెలు, కోడిలు దొంగిలించటం ఎక్కువగా జరుగుతాయన్నారు. వానిని కూడా అరికట్టడానికి పోలీసు విభాగం సిబ్బంది మరింత జాగ్రత్తగా వ్యవహరించగలదని ఆశ కలిగించారు.

జ్వరం వచ్చినట్టుందా?
రవ్వంత అమృతాంజనము రాయండి
నిమిషంలో తగ్గుతుంది
జలుబూ జ్వరాలూ ఒళ్లు నొప్పులు - వీటన్నిటికీ అమృతాంజనం ఉపయోగించండి మీ కుటుంబానికి కలి శ్రీరామరక్ష పెట్టి కలిగివున్నట్లు ఒక్క సీసా రాస్తే చాలు. ఇంట్లో ఒక్క సీసా ఉంటే వెంటనే తరబడి అటవస్తుంది.
AMRUTANJAN Pain Balm
అమృతాంజన్ లిమిటెడ్ మద్రాసు - బొంబాయి ! కలకత్తా ! న్యూఢిల్లీ !
RVT AM 1427

ANNUAL SALES
PERIOD ENDING AI
భర్త పత్నుల మహాపరాధం మ్రోడుగుంటలను కాని...
ఇరాస్మిక్ క్షారంతో అయనదినారంభం
స్వయం విదులైన పురుషులు ఇబ్బందుపడుతూ వారు ప్రత్యేకంగా ఇరాస్మిక్ షేవర్ క్రీమ్‌తో షేవింగ్ చేసుకోవటం వలన అది చాలా సమృద్ధిగా నురగ నిస్తుంది, బిడుసు గడ్డం వెంట్రుకలను మెత్తబడుతుంది పిదప ఇరాస్మిక్ తో స్నానంగానూ సుందరంగానూ, సుఖకరం చేసుకోగలరు, షేవర్ క్రీమ్, కప్ సోప్ షేవింగ్ స్టిక్, ఏది వాడినా వారే ఇరాస్మిక్ సుఖకరమైన దివ్యసైనికి !
Erasmic LATHER SHAVING CREAM
Erasmic SHAVING STICK
SHAVING CUP Erasmic SOAP
ప్రముఖ పురుషులు ఇరాస్మిక్‌తో రోజూ క్షౌరం చేసుకుంటారు
లండన్‌లోని ఇరాస్మిక్ తరపున వాండుపాన్ షేవర్ లిమిటెడ్ వారు భారతదేశంలో తయారు చేయబడినది
ESC-5 X52 TL

29 జూలైన ప్రారంభము
100 DENA BANK
RELIEF ROAD AHMEDABAD
100 వ కార్యాలయము
పారిశ్రామికులకు, వ్యాపారస్తులకు, సామాన్య పౌరులకు బ్యాంకింగు సర్వీసు అధికముగా అందజేయుటయే మా ధ్యేయముగాన అందుకు అనుగుణముగా మేము మా 100 వ బ్రాంచి కార్యాలయమును జూలై 29 తేదీన ప్రారంభించుచున్నాము
100 బ్రాంచీలు & 26 సేవ్ డిపాజిట్ వాల్టులు
అన్ని విధములైన బ్యాంకింగు విదేశీ మారక వ్యాపారం చేయబడును
ప్రవీణ్ చంద్ర వి గాంధి మేనేజింగ్ డైరెక్టర్
దేవ్‌కరన్ నాన్‌జీ బ్యాంకింగ్ కం॥ లి॥ హెచ్ ఓ హార్నిమన్ సర్కిల్ ఫోర్ బాంబే-1
DAS 6116

నేడే చూడండి!
నవ్యకళా మందిర్ సమర్పించు
నీ హృదయం
నిర్మాత. టి. రాజగోపాలరెడ్డి
కథ - దర్శకత్వం..... శ్రీధర్
మాటలు - పాటలు..... ఆరిసెట్టి ✧ సంగీతం..... నిత్యానందం ✧ ఫోటోగ్రఫీ..... విన్సెంట్
త్రీ ఫేరిస్ రిలీజ్
NVKR

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S Radha Krishna at the Andhra Patrika Press 6 & 7 Thambu Chetty Street Madras 1 Editor S Sambhu Prasad Phone Madras 2544 21747 & Hyderabad5 703.